సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 27 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 96
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.త్రయోదశి రా.7.39, మూల ఉ.8.20, వర్జ్యం ఉ.8.20 వరకు తిరిగి సా.6.11 నుంచి 7.49 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.28 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.40 నుంచి 3.24 వరకు

## ఘనంగా గణతంత్ర వేడుకలు



● ఢిల్లీ కర్తవ్య పథ్‌లో రిపబ్లిక్ డే ఉత్సవాలు ● ప్రజ్వరిల్లిన స్వర్ణిమ్ భారత్.. విరా సిత్ ఔర్ వికాస్ థీమ్ ● ప్రెసిడెంట్ ముర్ము ముందు త్రివిధ దళాల ప్రదర్శన ● కవాతు వేడుకలలో ప్రత్యేక శకటాన్నిసంయుక్తంగా ప్రదర్శించిన త్రివిధ దళాలు ● ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరు ● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఏపి ఏటికొప్పాక బొమ్మల శకటం ● కట్టి పడేసిన బ్రహ్మోస్ క్షిపణి, పినాకా రాకెట్ లాంచర్, ఆకాశ్ క్షిపణులు, యుద్ధ ట్యాంకులు ● తొలిసారి ప్రదర్శనకి వచ్చిన ప్రళయ్ క్షిపణి



*దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి, సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది స్వర్ణిమ్ భారత్.. విరాసిత్ ఔర్ వికాస్ థీమ్‌తో భారతదేశం గణతంత్ర దినోత్సవం జరుపుకుంది. ఈ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు 352 మంది సభ్యుల ఇండోనేషియా కవాతు, బ్యాండ్ బృందం పరేడ్‌లో పాల్గొంది.*

## చెత్త తీసిన ప్రధాని మోడీ



6లో

దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో దేశ 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి "స్వచ్ఛభారత్" పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. ప్రోటోకాల్ ప్రకారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌ను మోదీ స్వాగతం పలికాల్సి ఉంది. వాహనాలు వస్తుండటం గమినించిన ప్రధాని ఆయనను రిసీవ్ చేసుకునేందుకు ఎంట్రన్స్ వైపు బయలుదేరారు.

## రాజ్యాంగ రక్షణే కాంగ్రెస్ ధ్యేయం



● బిజెపి ఈ దేశం కోసం ఏమీ చేయదు ● రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తున్న భాజపా నేతలు ● దాన్ని ఐదో స్థానానికి తీసుకువచ్చిన ఘన మోడీ సర్కారుది ● పార్టీ అధినేత మల్లిఖార్జున ఖర్గే

## వచ్చే వారమే బడ్జెట్



● స్టాక్ మార్కెట్‌పై ప్రభావం ఎంత? ● స్టాక్ మార్కెట్‌లో పరుగుదలపై ఆశలు ● దలాల్ స్ట్రీట్ మెత్తం పార్లమెంట్‌లో ఆర్థికమంత్రి బడ్జెట్‌పైనే దృష్టి

వివరాలు-6లో

## 90 వేల మంది ఉద్యోగుల్ని సరిహద్దుకు పంపిస్తా

● వాళ్లకు తుపాకులు ఇచ్చి సరిహద్దుకు పంపిస్తామంటూ ట్రంప్ ప్రకటన ● ట్యాక్స్ వసూళ్లు చేసే 'ఇంటర్నెల్ రెవెన్యూ సర్వీస్' ఏజెంట్ల పరిస్థితి అయోమయం



6లో

## అర్హులకే ప్రభుత్వ పథకాలు

● ఒక్క అనర్హుడికి ప్రభుత్వ పథకాలు అందినా మధ్యలోనే ఆపేస్తాం ● రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి



7లో

*ఆదివారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాపాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.*

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మరో పదేళ్లు మేమే

● 6 గ్యారెంటీలకు కట్టుబడే ఉంటాం ● కొడంగల్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేసీఆరే ● సంక్షేమ పథకాల అమలు చంద్రవంచ నుండే శ్రీకారం ● కేసీఆర్ కుటుంబంలో ఐదు పదవులు ● ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తుంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు ● ఈ ప్రాంత ఆదరణతోనే సీఎం అయ్యాను

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా నాలుగు పథకాలకు చంద్రవంచ నుండే శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



3లో

## విద్యార్థులకు భోజనం పెట్టరా?

● సికేపల్లి వసతి గృహం ఘటనపై స్పందించిన సిఎం ● విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు ● రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం ● హెచ్‌డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు

సత్యసాయి జిల్లా సికేపల్లి వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారు.



2లో

## ఏపి రాజ్ భవన్‌లో 'ఎట్ హోమ్'



2లో

### హాజరైన సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు

*76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ మరియు ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్ ఆదివారం ఇక్కడి రాజ్ భవన్ లాన్స్‌లో ఎట్ హోమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి శ్రీమతి ఎన్. భువనేశ్వరి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.*

## అంతా ఇంతే!




తలపాగ గెటప్‌తోనే ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారానికి వెల్దామా సార్

## కనిపించని నాలుగో సింహమే బీసీ

● కులవాదమే తప్పు ● బీసీలలో బీసీ వాదమే లేదు ● బానిస మనస్తత్వాన్ని విడనాడాలి ● బీసీ వాదం వ్యాప్తి జరగాలి ● బీసీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

*దున్నపోతుకు గడ్డి పెట్టి బర్రెకు పాలు పితికినట్లు ఉంది నేడు మన దేశంలో బిసిల పరిస్థితి. మెజారిటీ (60 శాతం) ప్రజలైన బిసిలు అగ్రవర్ణ ,ఆదిపత్య కులాలకు ఓటు వేసి, పనుల కొరకు వారి చుట్టూ తిరిగుతూ, పనులు కాక అయ్యో మాకు అన్యాయం జరుగుతుంది అని గగ్గోలు పెడుతున్నది కూడా బిసిలే. తమ నాయకులను తాము ఎన్నుకోకుండా మందుకో, డబ్బుకో అమ్ముడు పోయే ఓటర్లుగా నేడు ముద్రపడి పోయినారు.*




6లో

## పీ4 విధానంతో రాష్ట్రం అభివృద్ధి



● ఫిబ్రవరిలో తిరుపతిలో మరో టూరిజం కాన్ క్లేవ్ నిర్వహిస్తాం ● రెండు మూడు రోజుల్లో అఖండ గోదావరి ప్రాజెక్టు టెండర్లకు పిలుపునిస్తాం : మంత్రి దుర్గేష్

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు



3లో

● సంక్షేమ పథకాలు ప్రారంభించిన మంత్రి ● 98 మందికి 5 లక్షలు అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్య ప్రధాన కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన డైరెక్టర్ కె. రామచంద్రరావు. ఈ వేడుకల్లో సీజీఎం రాంబాబు, హెచ్ఆర్ మేనేజర్ నాగభూషణం, యాడ్స్ మేనేజర్ సత్యనారాయణ, షెడ్యూలింగ్ కృష్ణమోహన్, ఆర్.వెంకట్రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మూడో త్రైమాసికంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఆర్థిక ఫలితాలు

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు ముంబైలో జరిగిన సమావేశంలో, డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ యొక్క స్వతంత్ర మరియు ఏకీకృత ఖాతాలను ఆమోదించింది. ) చట్టబద్ధమైన ఆడిటర్‌లు పరిమిత సమీక్షను నిర్వహించారు మరియు డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికంలో స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక నివేదికలపై సవరించని నివేదికను విడుదల చేశారు.డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికంలో (క్యూ3-3-3-2025) క్యూ3-2025లో రూ. 13,551 కోట్ల (1.6 బిలియన్ల యుఎస్ డాలర్లు ) నుండి ట్రెజరీ మినహా పన్నుకు ముందు లాభం 12.8% వృద్ధి చెందింది. 2024)' ప్రధాన నిర్వహణ లాభం క్యూ3-2024లో రూ 14,601 కోట్ల నుండి క్యూ3-2025లో ₹ 16,516 కోట్లకు సంవత్సరానికి 13.1% వృద్ధి చెందింది.' అనుబంధ సంస్థల నుండి డివిడెండ్ ఆదాయాన్ని మినహాయించి, ప్రధాన నిర్వహణ లాభం %ు%3-2025లో సంవత్సరానికి 14.7% పెరిగింది' నికర వడ్డీ ఆదాయం సంవత్సరానికి 9.1% పెరిగి క్యూ3-2024లో ₹ 18,678 కోట్ల ₹ 20,371 కోట్లకు పెరిగింది. ' ట్రెజరీ మినహా వడ్డీయేతర ఆదాయం సంవత్సరానికి 12.1% పెరిగింది.




## ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఫైర్ వాటర్ నియో



ఇప్పటికే హైటెక్ సిటీ, మియాపూర్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రీమియం ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ ఫైర్ వాటర్ నియో తమ తాజా రెస్టారెంట్‌ను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వద్ద ప్రారంభించింది. ఈ బార్, కిచెన్ భారతీయ, అంతర్జాతీయ వంటకాలతో పాటుగా వైవిధ్యమైన కాక్‌టైల్ మెనూ అందించనుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. దాదాపు 150 సీటర్ సామర్థ్యం కలిగిన ఈ రెస్ట్రో బార్‌లో 120 సీటర్ల మల్టీపర్పస్ హాల్ కూడా ఉంది. ఫైర్ వాటర్‌లో లగ్జరీ, సమకాలీన గ్లోబల్ కంఫర్ట్ ఫుడ్‌ను తీసుకువస్తున్నామన్న విష్ణు వర్ధన్ రెడ్డి, యూరోపియన్, ఇండియన్ వంటకాలను అందించనున్నామన్నారు. 2013లో తమ తొలి రెస్టారెంట్ హైదరాబాద్‌లో ప్రారంభమైందన్న ఆయన అసాధారణ భోజన అనుభవాలను నగరవాసులకు అందించడంతో పాటుగా అతిథులకు ఎన్నటికీ నిలిచిపోయే అనుభవాలను తాము సృష్టిస్తున్నామన్నారు.తమ బార్ అండ్ కిచెన్‌లో కాక్‌టైల్స్ ఓ కాన్వాస్‌లా రూపొందిస్తామంటూ ప్రతి కాక్‌టైల్‌నూ కళాత్మకంగా రూపొందిస్తామన్నారు. స్థానికతకు పెద్దపీట వేస్తూనే అంతర్జాతీయ రుచులను వీటిలో అందిస్తామన్నారు. చింతపండు కాస్త జోడించి, అసలైన తెలంగాణా రుచులను అందించేలా 'పోలా, అదిరిపోలా', నిమ్మ, తేనె తో పాటుగా చాయ్-స్పైస్డ్ బోర్బన్‌తో చేసిన 'వీడు మగాడురా బుజ్జి' వంటి ప్రాంతీయ కాక్‌టైల్స్‌తో పాటుగా పికెల్ టికెల్, స్మోకీ మనహటన్ వంటి సిగ్నేచర్ డ్రింక్స్ కూడా అందిస్తున్నామన్నారు.
నానక్‌రామ్‌గూడాలోని ద డిస్ట్రిక్ట్ లెవల్ 12లో ఉన్న ఈ ప్రీమియం లగ్జరీ రెస్ట్రో బార్ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకూ తెరిచి ఉంటుంది.

## భారీ నష్టాన్ని చవిచూసిన రిలయన్స్ ఇండస్ట్రీస్

**దాదాపు రూ.75 వేల కోట్ల నష్టం**

**క్షీణించిన ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాప్**




బడ్జెట్ కు వారం రోజుల ముందు దేశంలోనే అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీ నష్టాన్ని చవిచూసింది. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ షేర్లు పడిపోయిన కారణంగా.. కంపెనీ మార్కెట్ క్యాప్ నుంచి దాదాపు రూ.75 వేల కోట్ల నష్టం వాటిల్లింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.74,969.35 కోట్లు తగ్గి రూ.16,85,998.34 కోట్లకు చేరుకుంది. 5 రోజుల్లో రూ.75 వేల కోట్ల నష్టం రావడంతో కంపెనీ తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. మరోవైపు, ఎల్ఐసీ, ఎస్‌బీఐ మార్కెట్ క్యాప్‌లో కూడా భారీ క్షీణత కనిపించింది. దేశంలో రెండో అతిపెద్ద రుణదాత ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాప్ కూడా క్షీణించింది. అయితే, గత వారం దేశంలోని 10 అత్యంత విలువైన కంపెనీల్లో నాలుగు కంపెనీల సంయుక్త మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,25,397.45 కోట్లు క్షీణించింది. మరోవైపు దేశంలోని టాప్ 10 కంపెనీల్లో 6 కంపెనీల మార్కెట్ క్యాప్ పెరిగింది. ఈ కంపెనీల మార్కెట్ క్యాప్‌లో ఏకంగా రూ.58,554.88 కోట్లు పెరిగింది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీలలో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాప్‌లో అత్యధిక పెరుగుదల కనిపించింది. టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎయిర్‌టెల్, ఐటి, హెచ్‌యుఎల్ మార్కెట్ క్యాప్‌లో పెరుగుదల కనిపించింది. గత వారం, బీఎస్ఈ సెన్సెక్స్ 428.87 పాయింట్లు లేదా 0.55 శాతం పడిపోయింది. నిఫ్టీ 111 పాయింట్లు (0.47 శాతం) పడిపోయింది.

## స్థిరంగా కొనసాగుతోన్న బంగారం ధరలు..!



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రా ల్లోని మహిళలం దరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా.. మరోసారి నిరాశకు గురవుతుంటారు. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. నేడు తెలుగు రాష్ట్రాల్లో స్థిరంగా కొనసాగుతోన్న ధరలు చూసినట్లైతే..

**హైదరాబాదులో నేటి బంగారం ధర..**

22 క్యారెట్ల బంగారం ధర- రూ. 75, 550(నిన్నటి ధర రూ. 75, 550)
24 క్యారెట్ల బంగారం ధర- రూ. 82, 420(నిన్నటి ధర రూ. 82, 420)

విజయవాడలో నేటి బంగారం ధర..

22 క్యారెట్ల బంగారం ధర- రూ. 75, 550(నిన్నటి ధర రూ. 75, 550)
24 క్యారెట్ల బంగారం ధర- రూ. 82, 420(నిన్నటి ధర రూ. 82, 420)

# హైదరాబాద్‌లో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్



హైదరాబాద్ : 'లివింగ్ ఇట్ లార్జ్' యొక్క స్ఫూర్తిని , సీగ్రామ్ రాయల్ స్టాగ్ హైదరాబాద్, తెలంగాణా లో బౌల్డర్ హిల్స్ లో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ ఎంతగానో ఊహించిన ప్రారం భా న్ని సూచించింది. ఇంతకు ముందు ఎడిషన్స్ యొక్క విజయాలు ఆధారంగా రూపొందించబడిన ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్ మరి యు గేమింగ్ వినోదాన్ని ఒక చోటకు తీసుకు రావడం ద్వారా మరింతగా ఆధిక్యతను సంపాదిం చింది. భారతదేశపు అత్యంత విజయవంతులైన కళా కారుల ద్వారా పెర్ఫార్మెన్స్ లను అనుభవించడానికి వేలా ది ఔత్సాహికులు ఒక చోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతిస్పందనను పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహవంతమైన మ్యూజిక్ , ఉల్లాసవంతమైన పెర్ఫార్మెన్స్‌లు మరియు సాటిలేని ఉత్సాహం గుర్తుండిపోయే నైట్ ను అందచేసింది.
బౌల్డర్ హిల్స్ విశాలమైన మైదానాలు ఆకర్షణీయమైన ఇన్ స్టలేషన్స్, లీనమయ్యే కళా ప్రదర్శనలు, కూర్చబడిన ఆహారపు అనుభవాలు, మరియు ఇంటరాక్టివ్ జోన్స్ తో ఉల్లాసకరంగా మారాయి, కేవలం మ్యూజిక్ మాత్రమే కాకుండా వివిధ రకాల సంబరాలను సృష్టించింది. ఉత్సాహవంతమైన డిజె యోగితో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, ఆ రోజు కార్యక్రమానికి యోగ్ సరైన వాతావరణాన్ని కలగచేసారు. ర్యాప్ శైలి రఫ్తార్ వేదిక పై చోటు చేసుకోవడంతో ఉత్సాహం రెట్టింపయ్యింది, తదుపరి విలక్షణమైన వోకలిస్ట్ నిఖితా గాంధీ ద్వారా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ప్రదర్శితమైంది. ఈ గ్రాండ్ ఫినాలేలో మ్యూజిక్ దిగ్గజం అమిత్ త్రివేది వైభవోపేతమైన ముగింపు చర్య ఫెస్టివల్ యొక్క విభి న్నమైన మ్యూజికల్ శైలుల యొక్క సిగ్నేచర్ మిశ్రమానికి పరిపూర్ణమైన చిహ్నంగా నిలిచింది, జనరేషన్ లార్జ్ కోసం గుర్తుండిపోయే అనుభవాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమం మున్నా భాయ్ గేమింగ్ మరియు జోకర్ కి హవేలీల మధ్య ఉత్సాహవంతమైన EAFC ఫేస్-ఆఫ్ లైవ్‌ను కూడా వేదిక పైన ప్రదర్శించింది.
మ్యూజిక్ డైరెక్టర్ మరియు సింగర్ అమిత్ త్రివేది మాట్లాడుతూ, "రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మ్యూజిక్ యొక్క అందమైన సంబరం-హృదయం నుండి నేరుగా, సహజంగా మరియు ప్రామాణీకరంగా వచ్చింది. మెలొడీస్ ద్వారా కథలను భాగస్వామ్యం చేయడం మరియు ప్రజలతో లోతైన స్థాయిలో కనక్ట్ అవడం గురించి అని నేను భావిస్తాను. ఈ ప్లాట్ ఫాంతో భాగంగా ఉన్నందుకు నేను నిజంగా కృతజ్ఞతగా భావిస్తున్నాను మరియు అతుల్యమైన ఉత్సాహవంతమైన ప్రేక్షకులతో కలిసి ఇక్కడ హైదరాబాద్ లో పెర్ఫార్మెన్స్ చేయడం, ఉల్లాసోత్సాహవంతమైన అనుభవం కలిగిం చింది. అన్నారు. గాయని నిఖిత గాంధీ మాట్లాడుతూ, "వ్యక్తిగతంగా నాకు, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఎల్ల ప్పుడూ మ్యూజిక్ ద్వారా హద్దుల్ని అధిగమించి, ప్రయో గం చేస్తుందని భావిస్తాను. అది శైలుల కలయిక కావచ్చు లేదా ఉల్లాసకరమైన లైవ్ పెర్ఫార్మెన్స్ కావచ్చు, మేము సృజనాత్మకమైన పరిమితులను మించి ప్రదర్శించడానికి ఈ ప్లాట్ ఫాం మాకు అవకాశం ఇస్తుం ది. హైదరాబాద్‌లో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ లో

# పీడియాట్రిక్ క్యాన్సర్ రోగులకు సెయింట్ జూడ్స్ కొత్త సెంటర్



సెయింట్ జూడ్ ఇండియా చైల్డ్ కేర్ సెంటర్స్ (సెయింట్ జూడ్స్ ఇండియా) హైదరాబాద్‌లో కొత్త సదుపాయం ప్రారంభించింది, క్యాన్సర్ చికిత్స పొందుతున్న పిల్లలకు సురక్షితమైన, పరిశుభ్రమైన మరియు అందుబాటులో వసతిని అందించే తన లక్ష్యాన్ని మరింత విస్తరించింది. కొత్తగా ప్రారంభించబడిన యాక్సిస్ బ్యాంక్ సెంటర్, ప్రతి బిడ్డకు క్యాన్సర్ వ్యాధిని జయించడానికి ఉత్తమ అవకాశం కల్పించడానికి పరిశుభ్రమైన వసతి, రవాణా, విద్య, కౌన్సెలింగ్ మరియు సమగ్ర సంరక్షణ వంటి ముఖ్యమైన సేవలను అందిస్తుంది.
ఈ కేంద్రం 26 కుటుంబాలకు వసతి కల్పిస్తుంది, వారికి ఉచితంగా పరిశుభ్రమైన వసతి మరియు సంపూర్ణ సంరక్షణను అందిస్తుంది. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స తీసుకుంటున్నపిల్లలకు ప్రత్యేకంగా వసతి అందించడానికి కేంద్రం నాలుగు యూనిట్లను కలిగి ఉంది. ఎమ్ఎన్‌జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ %ఽ% రీజినల్ క్యాన్సర్ సెంటర్, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పిల్లలు ఈ సెంటర్ వసతి వినియోగిచుకుంటున్నారు. చాలా కుటుంబాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రాలకు చెందినవారు.
"క్యాన్సర్ చికిత్స కోసం గ్రామీణ ప్రాంతాల నుండి పెద్ద నగరాలకు ప్రయాణించే నిరుపేద కుటుంబాలకు, సెయింట్ జూడ్స్ ఆశ మరియు సమగ్ర సంరక్షణ యొక్క జీవనాధారం. సెయింట్ జూడ్స్‌లో, క్యాన్సర్ చికిత్స పొందుతున్న పిల్లలు నిజమైన "కుటుంభ వాతావరనాన్నీ కలిగిస్తు%శీ%ది". ఈ కేంద్రాలు ఆసుపత్రి సంరక్షణ మరియు పిల్లలకు అవసరమైన అదనపు సహాయాల మధ్య అంతరాన్ని తగ్గించాయి మరియు పిల్లలు క్యాన్సర్‌తో మరింత ప్రభావవంతంగా పోరాడటానికి అవసరమైన అదనపు సహాయాన్ని అందిస్తాయి. హైదరాబాద్‌లో మా ప్రస్తుత సెంటర్ దీన్ని విజయవంతంగా చేస్తోంది, ఇప్పుడు ఈ కొత్త కేంద్రం మరింత మంది పిల్లలను చేరుకోవడానికి మరియు ఆదుకోవడానికి సహాయం చేస్తుంది" అని సెయింట్ జూడ్స్ ఇండియా సిఈఓ , అనిల్ నాయర్, ఈ సందర్భంగా అన్నారు.

# యస్ బ్యాంక్ మూడో తృతీయం




ముంబై, జనవరి 25, 2025: భారతదేశపు ఆరవ-అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యస్ బ్యాంక్, దాని ఆర్థిక ఏడాది మూడో తృతీయంలో ఫలితాలను ప్రకటించింది, 10.7% క్వార్ట్ పెరుగుదలతో పాటుగా నికర లాభంలో 164.5% పెరుగుదలను రూ 612 కోట్లకు నివేదించింది. బ్యాంక్ నిర్వహణ లాభం రూ 1,079 కోట్లకు పెరిగింది, ఇది 24.9% మరియు 10.6% మెరుగుదలని సూచిస్తుంది. నికర వడ్డీ ఆదాయం 10.2% పెరిగి రూ 2,224 కోట్లకు చేరుకుంది, అయితే వడ్డీయేతర ఆదాయం 26.6% మరియు 7.5% రూ1,512 కోట్లకు పెరిగింది.బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ బలంగా ఉంది, ఎస్ బ్యాంక్ అనేక కీలక కార్యక్రమాలు మరియు విజయాలతో ఆవిష్కరణ, పాలన మరియు సమగ్రత పట్ల తన నిబద్ధతను బలోపేతం చేయడం కొనసాగించింది. ఎంఎస్ఎంఈలు మరియు ఎంటర్‌ప్రైజెస్ కోసం వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి మరియు మెరుగుపరచడానికి 100కి పైగా ఇంటిగ్రేటెడ్ ఫీచర్‌లతో ' ఐఆర్ఐఎస్ బై ఎస్ బ్యాంక్' ద్వారా ఆధారితమైన ఎస్ బిజినెస్‌ను బ్యాంక్ ప్రారంభించింది. దాని పాలన మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, డిసెంబర్ 11, 2024 నుండి అమలులోకి వచ్చే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్ మనీష్ జైన్ నియామకాన్ని ఆర్‌బిఐ ఆమోదించింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ద్వారా ఎస్ బ్యాంక్ Great Place to Work%గా కూడా గుర్తించబడింది. ,

# అపోలో హాస్పిటల్స్ - మాయపడ హెల్త్‌కేర్ మధ్య ఒప్పందం




హైదరాబాద్ : ఆసియాలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌లలో ఒకటైన అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ ఇండోనేషియాలోని మాయపడ హెల్త్‌కేర్ గ్రూప్‌తో ముఖ్యమైన అవగాహన ఒప్పందం (%మీఖ%) పై సంతకం చేసింది. వైద్య సామర్థ్యాలు, క్లినికల్ ప్రోగ్రామ్‌లు మరియు ఆపరేషనల్ ఎక్సలెన్స్‌ని మెరుగుపరచడం ద్వారా ప్రాంతం యొక్క ఆరోగ్య సంరక్షణ ల్యాండ్‌స్కేప్‌ను మార్చడానికి ఈ భాగస్వామ్యం సెట్ చేయబడింది. ఇండోనేషియా ప్రభుత్వ గౌరవనీయమైన ఆరోగ్య మంత్రి శ్రీ బుడి గునాడి సాదికిన్ సమక్షంలో ఈ ఎమ్ఒయు సంతకం చేయబడింది.ఈ సహకారం ద్వారా, అపోలో హాస్పిటల్స్ ఇండోనేషియాలోని బాటమ్‌లో మాయపడ హెల్త్‌కేర్ యొక్క రాబోయే ఆసుపత్రికి నిర్వహణ నైపుణ్యం మరియు కార్యాచరణ సేవలను అందిస్తుంది. ఆంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ మరియు ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ వంటి ప్రత్యేక రంగాలలో క్లినికల్ నాలెడ్జ్ మరియు ప్రోగ్రామ్ డెవలప్‌మెంట్ మార్పిడి కూడా ఈ ఒప్పందంలో ఉంది.
అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి మాట్లాడుతూ, "ఈ భాగస్వామ్యం భారతదేశం వెలుపల ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించే మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మాయపడ హెల్త్‌కేర్ గ్రూప్‌తో సహకరించడం ద్వారా, మా క్లినికల్ నైపుణ్యాన్ని తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. , అధునాతన సాంకేతికతలు మరియు ఇండోనేషియాకు ఉత్తమమైన అభ్యాసాలు కలిసి, మేము బలమైన ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని కోరుకుంటున్నాము నాణ్యమైన సంరక్షణ మరియు మెరుగైన ఫలితాలకు ప్రాప్యత కలిగిన వ్యక్తులను శక్తివంతం చేస్తుంది."
అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ, "అపోలో హాస్పిటల్స్ మరియు మాయపాడ మధ్య ఈ ముఖ్యమైన భాగస్వామ్య ఆరోగ్య సంరక్షణపై సంతకం చేసే సమయంలో ఇండోనేషియా గౌరవనీయ మంత్రి పాల్గొనడం మాకు విశేషం. అపోలోకు పర్యాయపదంగా ఉండే క్లినికల్ ఎక్సలెన్స్‌ను ఇండోనేషియాకు తీసుకురావాలని మంత్రి తన కోరికను వ్యక్తం చేశారు. అపోలో హాస్పిటల్స్‌లో, హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ హద్దులు దాటిందని నిర్ధారించడానికి బలమైన ప్రపంచ భాగస్వామ్యాలను నిర్మించాలని మేము విశ్వసిస్తున్నాము. మాయపడ హెల్త్‌కేర్‌తో ఈ అవగాహన ఒప్పందం ద్వారా, మేము ఆరోగ్య సంరక్షణ డెలివరీలో అత్యుత్తమమైన పునాదిని సృష్టించేందుకు మరియు ఇండోనేషియాలో అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను పరిచయం చేయడానికి కట్టుబడి ఉన్నాము."

# ఏఎంఎఫ్ ఐ - ఏఎంఐఐ ల నడుమ భాగస్వామ్య ఒప్పందం




నేషనల్: ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే క్రమంలో అసోసియేషన్ ఆఫ్ మ్యుచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా మరియు ఇండొనేషియన్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ అసోసియేషన్ అయిన అసోసియాసి మేనేజర్ ఇన్వెస్టాసి ఇండొనేషియా 2025 జనవరి 25న ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. పరస్పర సహకారం ద్వారా ఇరు దేశాలు తమ ఉత్తమ ఆర్థిక విధానాలను పరస్పరం పంచుకునేందుకు ఇది తోడ్పడుతుంది. భారతలో అధికారికంగా పర్యటిస్తున్న ఇండొనేషియా ప్రెసిడెంట్‌తో పాటు వచ్చిన ఇండొనేషియా మ్యుచువల్ ఫండ్ పరిశ్రమకి చెందిన 12 మంది టాప్ సీఈవోల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంది. ఇరు దేశాల్లోని మ్యుచువల్ ఫండ్ రంగాలను బలోపేతం చేసేందుకు, పరిశ్రమ ప్రమాణాలను మెరుగుపర్చేందుకు, ఇన్వెస్టర్లలో అవగాహన మరియు ఆర్థిక అక్షరాస్యత పెంపొందేందుకు, తద్వారా మరింత క్రియాశీలకమైన, పారదర్శకమైన, అంతర్జాతీయంగా అనుసంధానమైన మ్యుచువల్ ఫండ్ వ్యవస్థకు బాటలు వేసేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుంది. .
ఈ చారిత్రక కార్యక్రమం సందర్భంగా భారత పర్యటనకు వచ్చిన ఇండొనేషియా ఏఎంఎఫ్ ఐ - ఏఎంఐఐ ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. భారత ఆర్థిక వృద్ధి గాథ, మ్యుచువల్ ఫండ్ రంగంలో అవకాశాలు, క్యాపిటల్ మార్కెట్ల వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న టెక్నాలజీ తదితర అంశాల గురించి ఇందులో వివరించింది. గిఫ్ట్ సిటీలో కొత్త అవకాశాల గురించి, ఆర్థిక అంశాలపరమైన నవకల్పనలు మరియు గవర్నెన్స్‌లో అగ్రగామిగా భారత్ నిలుస్తుండటం వంటి అంశాలు రౌండ్‌టేబుల్‌లో చర్చించబడ్డాయి
"ఇండొనేషియాతో భారత భాగస్వామ్యమనేది, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన విధంగా 2047 నాటికి వికసిత భారతదేశ లక్ష్య సాకారానికి, అలాగే తమకు స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లయ్యే సందర్భంగా 2045 నాటికి సంపన్న ఎకానమీగా ఎదగాలన్న ఇండొనేషియా లక్ష్య సాకారానికి తోడ్పనుంది. గ్లోబల్ సౌత్ అగ్రగామిగా ఎదగడంలో, పరస్పర ఆర్థిక సహకారం మరియు వృద్ధి సాధనలో తోడ్పాటు అందించడంలో భారత్ నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనంగా నిలుస్తుంది. ఈ మైలురాళ్లను సాధించడంలో పటిష్టమైన క్యాపిటల్ మార్కెట్ మరియు విజయవంతమైన అసెట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమ ఎంత కీలక పాత్ర పోషించగలవనేది తెలియజెప్పేందుకు, విజయవంతమైన భారత మ్యుచువల్ ఫండ్ రంగమే నిదర్శనం. ఇరు దేశాల్లోను మ్యుచువల్ ఫండ్ పరిశ్రమ సుస్థిరంగా నిలదొక్కుకునేందుకు, అంతర్జాతీయంగా పోటీపడే స్థాయిలో ఎదిగేందుకు ఈ భాగస్వామ్యం పునాది వేయగలదు" అని %ూవీఖీ×% చైర్మన్ శ్రీ నవనీత్ మునోట్ల లిపారు

## తెలంగాణలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ & నాలెడ్జ్



హైదరాబాద్ : వెల్‌స్పన్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ & నాలెడ్జ్, ఇటీవల తెలంగాణ లో నాయకత్వ నైపుణ్యాలను బలోపేతం చేయడంతో పాటుగా శాస్త్రీయ ఉత్సుకతను ప్రోత్సహించడానికి రెండు ప్రభావవంతమైన కార్యక్రమాలను శివశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్‌తో కలిసి నిర్వహించింది.కన్హా శాంతివనంలో జరిగిన రెండు రోజుల రెసిడెన్షియల్ శిక్షణలో గ్రామ సమన్వయకర్తలు మరియు మండల సమన్వయకర్తలు సహా 25 మంది ఫీల్డ్ టీమ్ సభ్యులకు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెట్టారు. ఈ సెషన్లలో ప్రభావవంతమైన నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్, బృందంగా కలిసి పనిచేయటం సహా , ఆకర్షణీయమైన కార్యకలాపాలు మరియు బృంద ఆటలు ఉన్నాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నవారు హార్ట్‌ఫుల్‌నెస్ బృందం నిర్వహించిన ధ్యాన కార్యక్రమాలకు కూడా హాజరయ్యారు, ఇది వారి మొత్తం అనుభవాన్ని మెరుగుపరిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒకరు మాట్లాడుతూ , "ఈ శిక్షణ కార్యక్రమం సరికొత్త గా ఉండటం తో పాటుగా సుసంపన్నమైన అనుభవంగా నిలిచింది, ఆశ్రమంలోని ప్రశాంతమైన వాతావరణంతో నేర్చుకునే అద్భుతమైన అభ్యాస అనుభవంగా మార్చింది" అని అన్నారు. షాబాద్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర)లో మెగా సైన్స్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు ప్రభుత్వ పాఠశాలలు భాగమయ్యాయి . ఈ ఫెస్ట్ లో 522 మంది విద్యార్థుల సృజనాత్మకత మరియు బృంద కృషిని పెంపొందించే సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి అపర్ణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పలువురు స్థానిక అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ వారి శాస్త్రీయ ప్రయత్నాలను గుర్తించి ప్రోత్సహించడానికి బహుమతులు అందజేశారు. నాయకత్వం మరియు శాస్త్రీయ అభ్యాసాన్ని ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా సమాజ సాధికారతకు వెల్‌స్పన్ ఫౌండేషన్ అంకితం చేయబడింది, ఇది తెలంగాణలో సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

## ఖమ్మంలో ఇసుజు మోటార్స్ సర్వీస్ సెంటర్



ఇసుజు మోటార్స్ లిమిటెడ్, జపాన్ అనుబంధ సంస్థ ఇసుజు మోటార్స్ ఇండియా తెలంగాణలో తన సర్వీస్ ఫుట్‌ప్రింట్ ను విస్తరించింది మరియు ఈరోజు ఖమ్మంలో కొత్త ఇసుజు అధీకృత సేవా కేంద్రము (ఏఎస్‌సి) ప్రారంభించింది.
తన సేవలు మరియు వినియోగదారు అనుభవాన్ని విస్తరిచడముపై బలమైన దృష్టితో, ఇసుజు మోటార్స్ ఇండియా ఖమ్మంలో బియాండ్ ఆటో కేర్ ను నియమించింది. ఇది తెలంగాణలో ఇసుజు యొక్క 3వ టచ్‌పాయింట్. ఈ సదుపాయము ఎస్‌వి పవర్ ప్లాజా, ఖమ్మంలో ఉంది మరియు ఈ ప్రాంతములో ఇసుజు వినియోగదారులకు అంతరాయంలేని సహకారాన్ని అందించుటకు ఇక్కడ ఆధునిక పనిముట్లు, అసలైన విడిభాగాలు, ల్యాబ్స్ మరియు సుశిక్షితులైన సిబ్బంది ఉంటారు.ఏఎస్‌సి సదుపాయము వినియోగదారుల సమక్షములో ఇసుజు మోటార్స్ ఇండియా మరియు బియాండ్ ఆటో కేర్ నుండి కంపెనీ అధికారులచే ప్రారంభించబడింది.
ఈ సందర్భంగా టోరు కిషిమోటో, డెప్యూటి మేనేజింగ్ డైరెక్టర్, ఇసుజు మోటార్స్ ఇండియా మాట్లాడుతూ "అంతరాయం లేని సర్వీస్ సహకారాన్ని మరియు వారి మొత్తం ప్రయాణములో మా వినియోగదారులతో అర్థవంతమైన సంబంధాన్ని నిర్ధారించుటకు దేశవ్యాప్తంగా మా నెట్వర్క్ యాక్సెస్ ను విస్తరించాలని మేము కట్టుబడి ఉన్నాము. అసాధారణ వినియోగదారు సంతృప్తి మా సేవా భావజాలానికి కేంద్రకము మరియు మా విశ్వసనీయమైన నెట్వర్క్ భాగస్వాముల మద్ధతుతో యాజమాన్య అనుభవాన్ని పెంచుటకు మేము కట్టుబడి ఉన్నాము. బియాండి ఆటో కేర్ తో మా సహకారము ఈ ప్రాంతములో మేము అందించాలని కోరుకునే అంతరాయములేని మరియు వ్యక్తిగతీకరించబడిన సేవా అనుభవాన్ని మెరుగుపరచుటకు మాకు తోడ్పడుతుంది అని అన్నారు.

## ఎన్ఎండిసిలో గణతంత్ర దినోత్సవం



హైదరాబాద్ : దేశంలోని అతి పెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తిదారు, ఎన్ ఎం డిసి , 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ప్రధాన కార్యాలయం మరియు భారతదేశంలోని ఇతర మైనింగ్ ప్రాజెక్టులలో ఘనంగా వేడుకలను జరుపుకుంది. అమితవ ముఖర్జీ, CMD (అదనపు బాధ్యత), ఎన్ ఎం డిసి నాయకత్వ బృందం మరియు ఔత్సాహిక ఉద్యోగుల సమక్షంలో ప్రధాన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, డైరెక్టర్ (టెక్నికల్), బి. విశ్వనాథ్, సివిఓ శ్రీమతి. ప్రియదర్శిని, CGM (పర్సనల్ -అడ్మినిస్ట్రేషన్) మరియు ఇతర సీనియర్ అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## 1,750-కోట్ల ఐపిఓ కోసం సెబీకి కరంతారా ఇంజనీరింగ్ డ్రాఫ్ట్

పవర్ ట్రాన్స్‌మిషన్ సంస్థ కరమ్‌తారా ఇంజినీరింగ్ ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) ద్వారా రూ. 1,750 కోట్లను సమీకరించేందుకు అనుమతి కోరుతూ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. ప్రతిపాదిత ఐపిఓఅనేది డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం రూ. 1,350 కోట్ల విలువైన షేర్ల తాజా ఇష్యూ మరియు ప్రమోటర్ల ద్వారా రూ. 400 కోట్ల విలువైన షేర్ల ఆఫర్ ఫర్ సేల్ కలయిక.ఓ ఎఫ్ ఎస్ లో భాగంగా, ప్రమోటర్లు - తన్వీర్ సింగ్ మరియు రాజీవ్ సింగ్ - ఒక్కొక్కరు రూ. 200 కోట్ల విలువైన షేర్లను ఆఫ్‌లోడ్ చేస్తున్నారు.ప్రస్తుతం కంపెనీలో ప్రమోటర్లకు 94.8 శాతం వాటా ఉంది. తాజా ఇష్యూ ద్వారా వచ్చిన రూ. 1,050 కోట్ల మేరకు రుణ చెల్లింపు కోసం ఉపయోగించబడుతుంది మరియు కొంత భాగాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగిస్తారు.పునరుత్పాదక శక్తి మరియు ట్రాన్స్‌మిషన్ లైన్ల రంగాలకు సంబంధించిన ఉత్పత్తుల యొక్క వెనుకబడిన సమీకృత తయారీదారు కరమ్‌తారా ఇంజనీరింగ్. ఇది విభిన్న ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను అందిస్తుంది, ఇది సౌర నిర్మాణాలకు (ఫిక్స్‌డ్-టిల్ట్ మరియు ట్రాకర్స్) వన్-స్టాప్ షాప్‌గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది.

## చెత్త తీసేసిన ప్రధాని నరేంద్ర మోడి

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్లో దేశ 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి "స్వచ్ఛభారత్" పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. ప్రొటోకాల్ ప్రకారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ను మోదీ స్వాగతం పలికాల్సి ఉంది. ధన?ఢ్ వాహనాలు వస్తుండటం గమినించిన ప్రధాని ఆయనను రిసీవ్ చేసుకునేందుకు ఎంట్రన్స్ వైపు బయలుదేరారు. ఆ సమయంలో మోదీ కంటికి చెత్త కనిపించడంతో దాన్ని వెంటనే తీసివేసి.. పక్కనే ఉన్న తన భద్రతా సిబ్బంది చేతికి అందించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరాన్ని మోదీ తన చర్యతో మరోసారి బలంగా చాటారు.
స్వచ్ఛభారత్ మిషన్కు మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసినదే. 2014 నుంచి స్వచ్ఛభారత్ దిశగా భారత్ దూసుకెళ్తోంది. రిపబ్లిక్ డే వేళ స్వచ్ఛభారత్ ప్రాధాన్యతను చాటిన ప్రధాని వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.





# ఒకే దేశం.. ఒకే ఎన్నికతో
# దేశం సుస్థిరం

- పాలనలో సుస్థిరతతో పాటు విధానాల్లో అనిశ్చితి తొలగిపోతుంది
- సుపరిపాలనకు కొత్త నిర్వచనం కలుగుతుంది
- వనరులు పక్కదోవ పట్టడాన్ని తగ్గించే వీలు కల్పిస్తుంది
- జమిలీ పై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : వన్ నేషన్- వన్ ఎలక్షన్.. దేశవ్యాప్తంగా లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం జమిలి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.. జమిలి ఎన్నికల బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పాటైంది.. జమిలి ఎన్నికల బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షం వాదిస్తుండగా.. జమిలితో ఎన్నో ప్రయోజనాలున్నాయని కేంద్రం చెబుతోంది.. ఈ తరుణంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక వల్ల భారత్కు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ఇది సుపరిపాలనకు కొత్త నిర్వచనాన్ని ఇస్తుందన్నారు. పాలనలో సుస్థిరతతోపాటు విధానాల్లో అనిశ్చితిని తొలగించడానికి, వనరులు పక్కదోవ పట్టడాన్ని తగ్గించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారాలను తగ్గించడానికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ దోహదపడుతుందన్నారు.
76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. గత 75 ఏళ్లలో దేశం సాధించిన పురోగతిని ముర్ము ప్రస్తావించారు. సుసంపన్న, సమ్మిళిత భారత్ సాకారానికి పౌరులందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచ ఆర్థిక ధోరణులను ప్రభావితం చేస్తుందని ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.
ప్రపంచంలోనే కీలక ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని.. వివరించారు.. సరిహద్దులను కాపాడుతున్న సైనికుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఇటీవల భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అంతరిక్ష రంగంలో పెద్ద ఎత్తున దూసుకుపోతోందని అన్నారు. వాతావరణ మార్పులు.. ప్రపంచ ముప్పును ఎదుర్కొనేందుకు కృషి చేయాలని రాష్ట్రపతి పౌరులకు పిలుపునిచ్చారు.గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్లో భారతదేశం నిలకడగా ర్యాంకింగ్ను మెరుగుపరుచుకున్నదని, 2020లో 48వ స్థానం ఉండగా.. దాని నుంచి 2024లో 39వ స్థానానికి చేరుకుందని ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.
భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలని ముర్ము సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని పునరుద్ధరించడానికి, ప్రపంచ దేశాల్లో తన హోదాను తిరిగి సాధించడానికి భారత్ ఈ 75 ఏళ్లలో కృషి చేసిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ సభలో విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం లభించింది. 15 మంది మహిళా సభ్యులు అందులో ఉన్నారని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య కార్యాచరణను తీర్చిదిద్దడంలో వారు కీలక పాత్ర పోషించారన్నారు.

## గణతంత్ర కవాతులో మెరిసిన 'నారీశక్తి'



న్యూఢిల్లీ : దేశంలో గణతంత్ర దినోత్సవ కవాతు ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో వికసిత్ భారత్, నారీ శక్తి అంశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దేశ చరిత్రలో తొలి సారిగా 100 మంది మహిళలు శంఖం, నాదస్వరం వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలను వాయిస్తూ కర్తవ్యపథ్లో నిర్వహిస్తున్న పరేడ్ ను ప్రారంభించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్లో నారీ శక్తికి ప్రాతినిధ్యం వహిస్తూ మహిళా అధికారులు లెఫ్టినెంట్ కర్నల్ రవీందర్జీత్ రంధావా, లెఫ్టినెంట్ కమాండర్ మణి అగర్వాల్, ఫ్లైట్ లెఫ్టినెంట్ రుచి సాహో, కెప్టెన్ సంధ్యా మహ్లా దీనిలో పాల్గొన్నారు.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. అధునాతన రక్షణ సాంకేతికతల ద్వారా దేశ భద్రతను బలోపేతం చేయడంలో అతివలు అందించిన కీలకమైన సహకారాన్ని అందులో ప్రదర్శించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఐశ్వర్య జాయ్ నేతృత్వంలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్కు చెందిన 148 మంది సభ్యుల మహిళా బృందం, డివిజనల్ సెక్యూరిటి కమిషనర్ ఆదిత్య నేతృత్వంలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ బృందం పరేడ్లో పాల్గొన్నాయి. సుమారు 15మంది మహిళా పైలట్ల బృందం ఫ్లై-పాస్ట్లో తమ ప్రతిభను చూపారు. కవాతులో 16 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన శకటాలు సందడి చేశాయి. వీటిలో మహిళా సాధికారత అంశాన్ని ప్రతిబింబించేవి 26 ఉన్నాయి. మణిపుర్లో తామర పూల కాడలలోని సున్నితమైన నారలతో చీరలు తయారు చేసే మహిళలు, పడవలు నడుపుతున్న స్త్రీలు, హస్తకళలు, చేనేత సహా వివిధ రంగాల్లో ప్రఖ్యాతి పొందిన వారికి సంబంధించిన విషయాలను ప్రదర్శించారు.



# ఘనంగా గణతంత్ర వేడుకలు

- ఢిల్లీ కర్తవ్య పథ్ లో రిపబ్లిక్ డే ఉత్సవాలు
- ప్రజ్వరిల్లిన స్వి ర్ణి మ్ భారత్.. విరా సిత్ ఔర్ వికాస్ థీమ్
- ప్రెసిడెంట్ ముర్ము ముందు త్రివిధ దళాల ప్రదర్శన
- కవాతు వేడుకలలో ప్రత్యేక శకటాన్నిసంయుక్తంగా ప్రదర్శించిన త్రివిధ దళాలు
- ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా నిలచిన ఏపి ఏటికొప్పాక బొమ్మల శకటం
- కట్టి పడేసిన బ్రహ్మోస్ క్షిపణి, పినాకా రాకెట్ లాంచర్, ఆకాశ క్షిపణులు, యుద్ధ ట్యాంకులు
- తొలిసారి ప్రదర్శన కి వచ్చిన "ప్రళయ్" క్షిపణి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి, సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది స్విర్ణిమ్ భారత్.. విరాసిత్ ఔర్ వికాస్ థీమ్తో భారతదేశం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటుంది.ఈ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు 352 మంది సభ్యుల ఇండోనేషియా కవాతు, బ్యాండ్ బృందం పరేడ్లో పాల్గొంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్, కేంద్ర మంత్రులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.
కర్తవ్యపథ్లో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ కవాతు వేడుకలలో త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక ప్రత్యేక శకటాన్ని ప్రదర్శించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు పరేడ్ సాగింది. గణతంత్ర దినోత్సవ పరేడ్ సందర్భంగా ఎంఐ 17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 16 శకటాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, వివిధ సంస్థలకు చెందిన 15 శకటాలతో మొత్తం 31 శకటాలు కర్తవ్య పథ్ వేదికగా ప్రదర్శించారు. పరేడ్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పికాక మల్టీ బ్యారెట్ రాకెట్ల, ఆకాశ్ వైమానిక రక్షణ వ్యవస్థతో సహా అత్యాధునిక శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక, దేశ సాయుధ దళాల మధ్య ఐక్యత స్ఫూర్తికి ప్రతీకగా త్రివిధ దళాలు ఉమ్మడి శకటాన్ని ప్రదర్శించాయి. అయితే త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఇదే తొలిసారి. "స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్" అనే థీమ్తో రూపొందించిన ఈ శకటాలు భారతదేశ సాంస్కృతిక వైభవాన్ని, సైనిక శక్తి సామర్థ్యాలను ప్రతిబింబించాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. 5,000 మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు మొత్తం కర్తవ్య మార్గాన్ని కవర్ చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 300 మంది కళాకారులు సంగీత వాయిద్యాలపై "సారే జహాన్ సే అచ్ఛా" వాయించారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైనిక బలగాల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ త్రివిధ దళాలు కలిసి సంయుక్త శకటాన్ని ప్రదర్శించాయి. భూమి, ఆకాశం, సముద్రంలో జరిగే యుద్ధాలకు సంబంధించిన దృశ్యాలతో రూపొందించిన ఈ శకటం ఈ పరేడ్లో హైలైట్గా నిలిచింది.సైనిక శక్తిని ప్రదర్శించేందుకు బ్రహ్మోస్ క్షిపణి, పినాకా రాకెట్ లాం చర్, ఆకాశ్ క్షిపణులు, యుద్ధ ట్యాంకులు ప్రధాన ఆకర్షణగా నిలిచా యి. డీఆర్డీఓ రూపొందించిన "ప్రళయ్" క్షిపణి తొలిసారి ప్రదర్శించ బడింది.పరేడ్లో భాగంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రూపొందించిన 16 శకటాలు, కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి మరో 15 శకటాలు ప్రదర్శించబోతున్నారు. రాష్ట్రపతి భవన్ నుంచి 9 కిలోమీటర్ల దూరం ఉన్న ఎర్రకోట వరకు మొత్తం 31 శకటాలు ఈ గణతంత్ర వేడుకల్లో పరేడ్ చేశాయిగణతంత్ర వేడుకలలో 5,000 మం ది కళాకారులు వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్య ప్రదర్శనలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది గణతంత్ర దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

**ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక బొమ్మల శకటం ప్రత్యేక ఆకర్షణ**

ఏటికొప్పాక బొమ్మలు ఆంధ్రప్రదేశ్ ఘనతను ప్రపంచానికి తెలియజేస్తున్న విలక్షణ కళాఖండాలు. సాధారణ కర్రతో తయారు చేసే ఈ బొమ్మలు, నాణ్యత, సౌందర్యంతో దేశ విదేశాల్లో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకతకు గుర్తుగా నిలుస్తున్నాయి. నునుపుగా, నాజూగుగా ఉండే ఈ బొమ్మలు, చిన్నారుల చేతుల్లో ఆటవస్తువులుగా వినియోగమవు తున్నాయి. అయితే ఈ బొమ్మలను చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మెచ్చుకోవడం విశేషం. ఈ గొప్ప చరిత్ర కలిగిన ఏటికొప్పాక బొమ్మలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శకటం రూపంలో దర్శనమిచ్చి అందరి దృష్టిని ఆకర్షించాయి.

**ఈ సారి ప్రత్యేకతలు** 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్ఛా' గీతాన్ని వాయించారు. అనంతరం గగనతలం నుంచి హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు.ఇండోనేసియాకు చెందిన నేషనల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం కవాతులో పాల్గొంది. మరో 190 మంది సభ్యుల బ్యాండ్ బృందం మార్చ్ నిర్వహించింది.
లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ %%-90 (భీష్మ), %దీపీ%-2 శరత్తో పాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్తో సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు.
ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్తో దీన్ని తయారు చేశారు.
వివిధ ప్రాంతాల నుంచి ఐదు వేల మంది కళాకారులు 'జయతి జయ మహాభారతం' పాటకు 11 నిమిషాల పాటు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు.మోటారు సైకిళ్లపై డేర్డెవిల్స్ చేసిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. బుల్లెట్ సెల్యూట్, ట్యాంక్ టాప్, డబుల్ జిమ్మీ, డెవిల్స్ డౌన్ వంటి అంశాలను ప్రదర్శించారు.22 ఫైటర్ జెట్లు , 11 ట్రాన్స్పోర్ట్ ఎయిర్క్రాఫ్టు, ఏడు హెలికాప్టర్లు వైమానిక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. వీటిలో రఫేల్, సు-30, జాగ్వార్, సి-130,సి-295, సి-17, డోర్నియర్-228, ఏఎన్-31 విమానాలతో పాటు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు ఉన్నాయి.









## రాజ్యాంగ రక్షణే కాంగ్రెస్ ధ్యేయం

- బిజేపి ఈ దేశం కోసం ఏమీ చేయదు... చేయలేదు
- రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తున్న భాజపా నేతలు
- కాంగ్రెస్ హయాంలో ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- దాన్ని ఐదో స్థానానికి తీసుకువచ్చిన ఘన మోడీ సర్కారుది
- పార్టీ అధినేత మల్లిఖార్జున ఖర్గే



న్యూఢిల్లీ : భారత దేశం స్వాతంత్ర్యం సాధించ్ డాని కి.. తనకంటూ ఒక పరిపా లనా వ్యవస్థను ఏర్పరుచు కోవడానికి కాంగ్రెస్ఎం తో కృషి చేసిందని ఆ పార్టీ అధి,నేత మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికి కూడా కాంగ్రెస్ రాజ్యాంగ రక్షణ, దేశ ప్రజల్లో ఐక్యత కోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. కానీ దేశం కోసం ఏమీ చేయని భాజపా నేతలు రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తున్నారని ఆందోళనవ్యక్తం చేశారు.భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలను తుడిచిపెడుతోందని అన్నారు. ముఖ్యంగా మహిళల హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారత్ను ప్రపంచం లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాయని ప్రధాని పదేళ్లుగా చెబుతున్నా.. మన దేశం ఐదో స్థానానికి మించి ముందుకు వెళ్లట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. భాజపా దానిని ఐదవ స్థానానికి తగ్గించిందని పేర్కొన్నారు. భాజపా నాయకులు ప్రగల్భాలు పలకడమే తప్ప దేశానికి చేసేది ఏమీ ఉండదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను చిన్న చూపు చూస్తూ..అత్యంత ధనవంతులకు గరిష్ట ప్రయోజనాలు, సౌకర్యా లు కల్పిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇండోర్లో గాంధీ భారత్ అనే కార్యక్ర మాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. దేశ స్వతంత్రతను దెబ్బ తీస్తూ..స్వాతంత్ర సమరయో ధులను విమర్శిస్తూ భాజపా చేస్తున్న కుట్రలను ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ప్రధాని మోదీ పాలనలో స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల సంఘం, ఈడీ, సీబీఐ మొదలైన వాటిలో రాజకీయ జోక్యం ఆనవాయితీగా మారిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పోతోందని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి కారణంగా పార్లమెంట్ సమావేశాలు కూడా సరైన పద్ధతిలో జరగట్లేవని అన్నారు. ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ, మైనారిటీలను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారని ఆరోపించారు.

# కనిపించని నాలుగో సింహమే బిసి

- కులవాదమే తప్పు
- బీసీలలో బీసీ వాదమే లేదు
- బానిస మనస్తత్వాన్ని విడనాడాలి
- బీసీ వాదం వ్యాప్తి జరగాలి
- బీసీలు రాజకీయ పార్టీలు
- బీసీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దున్నపోతుకు గడ్డి పెట్టి బర్రెకు పాలు పితికినట్లు ఉంది నేడు మన దేశంలో బిసిల పరిస్థితి. మెజారిటీ (60 శాతం) ప్రజలైన బిసిలు అగ్రవర్ణ ,ఆదిపత్య కులాలకు ఓటు వేసి, పనుల కొరకు వారి చుట్టూ తిరిగుతూ, పనులు కాక అయ్యో మాకు అన్యాయం జరుగుతుంది అని గగ్గోలు పెడుతున్నది కూడా బిసిలే. తమ నాయకులను తాము ఎన్నుకోకుండా మందుకో, డబ్బుకో అమ్ముడు పోయే ఓటర్లుగా నేడు ముద్రపడి పోయినారు. తమ బతుకులను తామే తీర్చేదిద్దుకోక ఎవరో అగ్రవర్ణాల వాళ్లు వచ్చి బాగుపరుస్తారు అనే భ్రమలో మోసపోతున్నారు. స్వాతంత్ర్యనంతర 77 సంవత్సరాల కాలంలో బిసిలు అన్ని రంగాలలో తీవ్రంగా అన్యాయమునకు గురైనారు. అటు సకాలంలో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు లేక, అభివృద్ధికి పథకాలు లేక కుదేలై పోయినారు. రాజకీయ రంగంలో రిజర్వేషన్లు లేక చతికల పడ్డారు. భారత రాజ్యాంగంలో వెనుకబడిన కులాలుగా కాకుండా వెనకబడిన తరగతులుగా నిర్వచింపబడి సామాజిక న్యాయం అందడంలో దశాబ్దాలుగా వేచి చూడాల్సి వస్తుంది. కనీసం వారి కులాల సంఖ్య, జనాభా తెలిపే లెక్కలు లేవు, కులగణన చేయండి అని అడుక్కునే దుర్భర పరిస్థితి దాపురించింది. ఇప్పుడు కావలసింది: బిసిలలు రాజకీయ చైతన్యముతో తమ హక్కులు, అధికారంలో వాటా కొరకు ప్రజాస్వామ్యయుతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. తాము పాలనకు పనికిరాము, అగ్రవర్ణాల సేవకులమనే ఆత్మ న్యూనత భావనను వదిలేయాలి. పక్క రాష్ట్రాలలో బిసిలు ముఖ్యమంత్రులుగా అయ్యి రాజ్యాధికారం చెలాయిస్తూ ఉంటే మనం ఇక్కడ శాసకులుగా కాక యాచకులుగా బ్రతుకుతున్నాము. ఎంతోమంది అద్భుతమైన బిసి లీడర్లను ఈ దేశానికి అందించినారు బిసిలు. స్వాతంత్ర అనంతరము అన్నాదురై, కరుణానిధి, కర్పూరీ ఠాకూర్, మూలయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్, మొదలగు వారు ఉన్నారు. మన రాష్ట్రంలో పుంజాల శివశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, అర్గుల్ రాజారామ్, కృష్ణస్వామి ముదిరాజ్, బొమ్మగోని ధర్మబిక్షం మొదలగు వారు ఇచ్చిన




స్ఫూర్తిని మనలో నింపుకొని రాజకీయ రంగంలో ముందుకు దూసుకెళ్దాం. బిసిలలో డబ్బు ఉన్న ఆసాములు ముఖ్యంగా యువత రాజకీయాలలోకి రావాలి. ఈ దేశానికి దిశా, దశా నిర్దేశం చేయాలి. మన బ్రతుకులు బాగుపడాలంటే మన చేతిలోనే అధికారం ఉన్నపుడే అది సాధ్యమవుతుంది. మేమెంతో మాకు అంతా వాటా అంటూ నినదిస్తూ ముందుకు సాగాలి. తెలంగాణలో జరిగిన అన్ని ఉద్యమాలలో త్యాగాలు బిసిలవి భోగాలు అగ్రవర్ణల వాళ్లవి. ఇక ఆ ఆటలు సాగనివ్వం అనే ఆత్మస్థైర్యంతో, నినాదంతో ముందుకు దూసుకెళ్లాలి. ఆటో నడిపే వారు కూడా మేము అధికారమునకు అనర్హులమా? మేము ఎందుకు రాజకీయ పదవులు చేపట్టవద్దు? అనే ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి రాజకీయ ముఖచిత్రం మార్చాలి. బిసి లంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్స్ కావు బ్రిలియంట్ క్యాస్ట్స్ అనే లాగా పట్టుదలతో కృషి చేయాలి. తెలంగాణలో బిసిలు 134 కులాల సమాహారం. ఇందులో ఏ బి సి డి ఈ కేటగిరిలు ఉన్నవి. అంతేకాకుండా ప్రభుత్వం 2017 సంవత్సరంలో 35 కులాలను అత్యంత వెనకబడిన కులాలుగా గుర్తించింది. జనాభాపరంగా కొన్ని కులాలు పెద్ద సంఖ్యలో జనాభా కలిగి ఉన్నాయి. ఉదాహరణకు ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, గౌడ, పద్మశాలి, పంచాయిన, రజక, గంగపుత్ర, నాయి బ్రాహ్మణ, పెరిక, కుమ్మరి మొదలైనవి. కానీ ఈ కులాలు కేవలం తమ కులం ఓట్లతోనే రాజకీయ అధికారాము చేపట్టలేమనే విషయాన్ని గ్రహించాలి. ఏ కులానికి ఆ కులం వ్యవస్థీకృతమై ఉండి బిసిలుగా ఏకీకృతం కాలేక పోతున్నారు. బిసిలలో అనేక రకాల వృత్తుల వాళ్ళు ఉన్నారు. వ్యవసాయ ఉత్పత్తి కులాలు, సేవా కులాలు, వృత్తి కులాలు, సంచార కులాలు, అర్ధసంచార కులాలు, ఆశ్రిత కులాలు ఉన్నాయి. వీరందరినీ ఏక తాటిపైకి తేవడం కష్టము కావచ్చు, కానీ అసాధ్యమేమీ కాదు. కొన్ని ఉమ్మడి అంశాలపై ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు సెన్సెస్ లో కులగణనకు, రిజర్వేషన్ల పెంపుకు, సబ్ ప్లాన్ అమలుకు, ఎన్నికలలో రాజకీయ అధికారం చేపట్టడానికి బిసిలు ఏకత్వం సాధించాలి. ఈ రోజు బిసిలు పార్టీల వారీగా చీలిపోయి ఉన్న కారణంగా తాము ఐక్యంగా ఉంటే రాజకీయ అధికారాన్ని సొంతం చేసుకోవచ్చు అనే విషయమును గ్రహించలేక పోతున్నారు. ఇప్పటికైనా కుల వాదమును పక్కనపెట్టి బిసి వాదం, బిసి నినాదంతో ముందుకు వెళ్దాం. బీహార్ లో లవ కుశ నినాదంతో కుర్మి మరియు కోయేరి కులాల కలయికతో నితీష్ కుమార్అధికారం లోకి వచ్చారు. గతములో గుజరాత్ (కోలి,హరిజన, ఆదివాసీ,ముస్లిం)ఉత్తర ప్రదేశ్ లో యాదవ,ముస్లిం పొత్తు అలాగే మాయావతి దళిత్,బ్రాహ్మణ్,ముస్లిం మొదలగు నవి ఇలాంటి ప్రయోగాలు జరిగి విజయ వంతమయ్యాయి. ఇక్కడ తెలంగాణలో కూడా కేవలం ఒక ఐదు మెజారిటీ కులాలు కలిస్తే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సునామి సృష్టించ వచ్చు. అధికారం అంది పుచ్చు కోవచ్చు.
ఈ స్వతంత్ర భారతంలో అత్యంత దగాపడ్డ, విపక్షతకు గురైన జాతి ఏదైనా ఉందంటే అది బిసి బిడ్డలు మాత్రమే. అన్ని రంగాలలో అణగద్రొక్కబడి, నేడు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ ఉచితల పై (ప్రభుత్వాలు విదిలించే ఎంగిలి మెతుకులపై) ఆధారపడి జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేక చదువుకున్న పిల్లలు కూలీనాలి ప్రైవేటు వాహనాల డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఇళ్లలో పనిచేసే పని మనుషులుగా బ్రతికే దుస్థితి వచ్చింది. మన ఉద్యోగాలు అగ్రవర్ణాలు తన్నుకు పోతున్న కానీ మనకు సోయి లేదు. ఇప్పుడు బిసిలు మనుగడ కోసం పోరాటం చేయాల్సిన దయనీయ పరిస్థితి ఉత్పన్నమైనది. కేవలం హైదరాబాద్, ఇతర కొన్ని పట్టణ ప్రాంతాలలో పనిచేస్తున్న బిసి సంఘాలు పల్లెబాట పట్టాలి. జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపుతు బిసి వాదమును గడపగడపకు తీసుకెళ్లి బిసి ప్రజలలో చైతన్యం తీసుకురావాలి. రాజకీయ అధికార కాంక్షను రగిల్చి రాజ్యం వీర భోజ్యం అని వివరించాలి. ప్రజలను సంఘటితపరచి సమస్యపై ప్రజాస్వామ్యయుత పోరాటానికి సమాయత్త పరచాలి. అప్పుడే బిసిల రాజ్యాధికారకాంక్ష నెర వేర్చడానికి మార్గం సుగమం అవుతుంది. ఇప్పుడున్న ప్రతి జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలన్నీ బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలివేసినవే. బిసిలు అంటే అగ్రవర్ణ ఆదిపత్యంలోని రాజకీయ పార్టీల దృష్టిలో కేవలం డబ్బులకు, మద్యంకు అమ్ముడుపోయే మనషులు. రాజకీయ పార్టీలలోని బిసి నాయకులు ఎన్నికల అప్పుడు తాము బిసిలమని చెప్పుకొని, గెలిచిన తర్వాత కొందరు ఆ విషయమును మర్చిపోయి బిసిల సమస్యల పరిష్కారానికి పాటుపడకుండా అగ్రకులాల చేతిలో ఉన్న రాజకీయ పార్టీ ఆధిపత్య నాయకులకు ఊడిగం చేస్తున్నారు. మరికొందరు బిసిల కొరకు చేయాలని ఉన్న బిసి వాదం బలంగా లేదనే ఉద్దేశంతో తమ ఆత్మ సాక్షిని చంపుకొని వారిని మోసం చేసుకుంటున్నారు. రాజకీయపార్టీ లైన్ దాటి మాట్లాడడానికి జంకుతున్నారు. ఓటర్లు కూడా మన బిసి నాయకులకు ఓట్లు వేసిన ప్రయోజనం ఏమి లేదు. చివరకు వారు కూడా అగ్రవర్ణాల సేవకులే కదా అని అగ్రవర్ణాలకే ఓటు వేసి బిసి నాయకులను ఓడించే పరిస్థితికి వచ్చారు. రాజకీయ పార్టీలు కూడా గెలుపు గుర్రాలు కావాలి అనే భావనతో, బిసిలకు సీట్లు ఇచ్చిన వారు గెలవరు అని చెబుతూ ధన బలం, కండ బలం ఉన్న అగ్ర కులస్తులకు సీట్లు ఇచ్చుకుంటున్నారు, ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి గెలిపించుకుంటున్నారు. ఇలాంటి విషవలయన్ని అర్థం చేసుకోలేక ఇప్పుడు బిసిలు గందరగోల అయోమయ పరిస్థితులలో ఉన్నారు. ఎవరికి ఓటు వేయాలనే విషయాన్ని తేల్చుకోలేక పోతున్నారు. బిసిలు మొదట సంఘటితం కావాలి, బిసి భావజాల వ్యాప్తి ఒక సునామి ల జరగాలి, కొత్తతరం ముఖ్యంగా బిసి యువత రాజకీయాలలోకి రావాలి. సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలి. ఉద్యమాలు బిసిలకు కొత్త ఏమీ కాదు అనే విషయమును గుర్తుపెట్టుకోవాలి. బీసీల ఓటు మన బిసి నాయకులకే అనే విషయాన్ని స్పష్టం చేయాలి. వారికే ఓటు వేయాలి. బిసి నాయకులలో చాలామందికి తమ బిసిల పక్షాన మాట్లాడాలని ఉన్న, వారు తమ మనసు చంపుకొని అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్న వాళ్లు ఉన్నారు. మన బిసి నాయకులను అగ్రకుల మీడియాలు లక్ష్యంగా పెట్టుకొని వారిని తీవ్రంగా అగౌరవ పరుస్తున్నారు. వారి ప్రతిష్ట మంట కలుపు తున్నారు. ఎంతైనా మనవాడు మనవాడే ఎట్టి పరిస్థితుల్లోబిసిలు బిసిలకే ఓటు వేసేలాగా ఒట్టేసి పనిచేయాలి. ఏ రాజకీయ పార్టీ అయినా బిసిలకు అన్యాయం చేస్తే ఆ పార్టీలను ఎన్నికలలో సమాధి చేయాలి.



# మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్. సత్యనారాయణ కన్నుమూత

● గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ ● సంగారెడ్డిలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచిన సత్యనారాయణ

● సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్. సత్యనారాయణ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ.. సంగారెడ్డిలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. సత్యనారాయణ కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 2007లో గెలుపొందారు. 2008లో తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీఎస్‌పీఎస్సీ మెంబర్ గాను పని చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్. సత్యనారాయణ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, శాసనమండలి సభ్యుడిగా సత్యనారాయణ చేసిన సేవలు తెలంగాణ సమాజం మరిచిపోలేనివి అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ముఖ్యమంత్రి. మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతి పట్ల మాజీ మంత్రి హరీష్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు హరీష్ రావు.





# అర్హులకే ప్రభుత్వ పథకాలు

● ఒక్క అనర్హుడికి ప్రభుత్వ పథకాలు అందినా మధ్యలోనే ఆపేస్తాం

● రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:హసన్ పర్తి మండలం పెంబర్తిలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హనుమకొండ: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాపాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రభుత్వ పథకాల పంపిణీ సభలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం దేశవ్యాప్తంగా ప్రజలు నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోనికి అడుగు పెట్టిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం దొరికినకాడికి అప్పులు చేస్తూ తెలంగాణ ప్రజలను ఆనాటి ప్రభుత్వం మభ్యపెట్టిందన్నారు. రైతన్నల కష్టాలు, యువత బాధలు తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సెక్టార్ లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా, అనేక కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పేదవాడికి గడిచిన పది సంవత్సరాలలో అద్భుతాలు కాగితాల మీద, టీవీల మీద మాత్రమే చూపించి మాయమాటలతో రెండు సార్లు అధికారంలోనికి వచ్చిందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూమికే ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎకరానికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో ఇచ్చేందుకు రైతు భరోసా పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎక్కడ ఎటువంటి మీటింగ్ పెట్టినా భూములు ఉన్న రైతులకే రైతు భరోసా ఇస్తున్నారని, భూమి లేని నిరుపేద కూలీలమైన మా కుటుంబాల పరిస్థితి ఏంటి అని చాలామంది భూమిలేని నిరుపేద కుటుంబాలు అన్ని వేదికల మీద అడిగిన మాట వాస్తవం అన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.

గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డ మరో ఇంటికి కోడలుగా వెళితే ఆ ఆడబిడ్డ ఉన్న ఇంటి యొక్క కార్డులో ఆ పేరు తొలగించి కోడలుగా వెళ్లిన ఇంట్లో ఆడబిడ్డ పేరు కలపడం జరుగుతుందన్నారు.గడచిన పది సంవత్సరాలలో అర్హులైన పేదవాళ్ళకి ఇచ్చే తెల్ల రేషన్ కార్డులను విస్మరించిన గత ప్రభుత్వం..ఈనాడు రాష్ట్రానికి ఎంత భారమైన ప్రతి పేద వాళ్ళకి రేషన్ కార్డు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుదారులకు రాబోయే రోజుల్లో సన్నబియ్యాన్ని కూడా ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా 2014 –2025 వరకు గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వాళ్ళందరికీ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాలుగు లక్షల యాభై వేల ఇండ్లు మొదట విడతగా ఈరోజు ఇచ్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాగరాజు అడిగినట్లు దళిత, గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి, క్యాబినెట్ కూడా ఒక నిర్ణయం తీసుకుందన్నారు. ఆ నియోజకవర్గాల్లో తప్పకుండా అదనంగా ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండడంతో పేదలలో సంతోషం నెలకొందన్నారు. ఈ పెంబర్తి గ్రామంలో మన ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇక్కడ మొదలు పెట్టుకుంటున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 600 మండలాల్లోని 600 గ్రామాలలో ఈ నాలుగు కార్యక్రమాల్ని ఈరోజు ప్రారంభోత్సవం చేసుకున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా గ్రామాల్లోకి వచ్చి గ్రామసభలు పెట్టేది కాదు అని, ఆ పార్టీ నాయకులు నాలుగు గోడల మధ్య కూర్చొని వాళ్ల అనుయాయులకు ప్రభుత్వ పథకాలు ఇచ్చేవాళ్ళు అని అన్నారు. మంచి మనసున్న ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల మనసు ఎరిగి పరిపాలించాలని తెలిసిన ప్రభుత్వం కాబట్టి గడిచిన ఐదు రోజుల్లో గ్రామ సభలను నిర్వహించుకున్నామని తెలిపారు. గ్రామసభలలో ఆడబిడ్డలు, అన్నదమ్ములు అప్లికేషన్లు ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు ప్రభుత్వ పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత పదేళ్లలో పాలకులు అర్హులను, నిరుపేదలను మర్చిపోయారని, రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం రైతులకు, భూమిలేని నిరుపేదలకు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వచ్చి అమలు చేస్తుందన్నారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ పథకాలు ఇవ్వకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను అమలు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం ప్రజలు నమ్మవద్దన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు

● జెండా ఆవిష్కరించిన గవర్నర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా గవర్నర్ ప్రసంగించారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక. 25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వ నున్నాం.

సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానా కాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం. ఉచి త బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయ్యింది. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అంది స్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం అని గవర్నర్ వెల్లడించారు.

## బాలకృష్ణను అభినందించిన సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పద్మభూషణ్ అవార్డు అందుకున్న తెలుగు సినీ దిగ్గజం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అభినందించారు. లెజెండరీ ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజకీయాలు, దాతృత్వ రంగాల్లో బాలకృష్ణ రాణిస్తున్నారు అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం బాలకృష్ణ అంకితభావం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. బాలకృష్ణ లాంటి ఐకాన్, కరుణామయ నాయకుడికి ఇది సముచిత గౌరవమని అన్నారు.

## హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం.. రెండు బోట్లు దగ్ధం



హైదరాబాద్: నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరతమాతకు మహా హారతి కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్ర భారీగా బాణసంచా పేల్చారు. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లకు మంటలు వ్యాపించి దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో ఉన్న 15 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# పేదల సంక్షేమమే తమ ధ్యేయం

● అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటాం ● ప్రభుత్వ పథకాలపై ఆందోళన వద్దు

● ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తాం ● నాలుగు సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; పేదల సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు మండలం జీవంతరాపల్లి గ్రామ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, గతంలో కాకుండా నేడు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హత జాబితాను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హులు ఆందోళన చెందవద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందని పక్షంలో అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతరంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, విడతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని స్పష్టం చేశారు. గ్రామాలలోని ప్రజలు సహకరిస్తేనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి అవుతుందని, కొందరు రాజకీయ పార్టీల నాయకులు కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని అన్నారు. గ్రామాలలో జరుగుతున్న గ్రామ సభలను ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలని, కడుపు నిండిన వారికి కాకుండా కడుపు మంటతో ఉన్న వారికే సంక్షేమ ఫలాలను అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ విడతల వారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. జీవంతరావుపల్లి గ్రామంలో 995 మందికి రైతు భరోసా, 4 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 125 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు 119 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కొమురయ్య , డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, తహసిల్దార్ విజయ భాస్కర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లడిగారా?

● భట్టి విక్రమార్కపై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేషన్ కార్డు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను అమలు చేస్తామని భట్టి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా అని నిలదీశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ గ్యారెంటీ కార్డులు ఇచ్చారా ? మండలానికి ఒక గ్రామంలోనే మీ ఎన్నికల ప్రచారం చేశారా ? మండలానికి ఒక గ్రామంలోనే ప్రజలను ఓట్లేయమని అడిగారా ? మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారా అని భట్టి విక్రమార్కను కేటీఆర్ ప్రశ్నించారు. నాడు అందరికీ అన్నీ.. అని.. నేడు కొందరికే కొన్ని.. పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ మీ నయవంచనను క్షమించదని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు.. రాష్ట్రంలోని ప్రతి మండలం.. ప్రతి గ్రామంలోని.. ప్రతి ఇంటా.. అబద్ధపు హామీ లను ఊదర గొట్టి.. వన్ ఇయర్ తరువాత వన్ విలేజ్ అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అని మండిపడ్డారు. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేళ్లు.. ఓపిక పట్టడానికి మేము సిద్ధం కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తరువాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరని కేటీఆర్ అన్నారు. పథకాలు రాని గ్రామాల్లో.. రేపటి నుంచి ప్రజా రణరంగమే అని హెచ్చరించారు. గుర్తుపెట్టుకోవాలని భట్టి విక్రమార్కకు వార్నింగ్ ఇచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం అనేది ఒక ఫెడరల్ సెటప్

● అన్ని రాష్ట్రాలు కలిస్తేనే కేంద్రం: కడియం శ్రీహరి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. దావోస్ వెళ్లి రాష్ట్రానికి లక్ష 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తే.. సంతోషించవలసిన కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు విమర్శిస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేది ఒక ఫెడరల్ సెటప్.. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే కేంద్రం అని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇందిరమ్మ అనే పేరు పెడితే ఇండ్లు ఇవ్వమని బండి సంజయ్ అనడం హాస్యాస్పదం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కట్టేది టాక్సీలు కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రం కట్టే టాక్సీలో వాటాను చెల్లించండి.. మీది ఒక్క పైసా వద్దని అన్నారు. తెలంగాణపై బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ప్రేమ ఉంటే అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి సహకరించాలి.. చౌకబారు విమర్శలు మానుకొని భాగస్వాములు కావాలి.. సంక్షేమ పథకాలలో ప్రతిపక్షాలు భాగస్వాములు కావాలని కడియం శ్రీహరి తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కె. లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు దేశ వ్యాప్తంగా రాజ్యాంగాన్ని ప్రసాదించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ విలువలను చాటిచెప్పుతున్నారు.



మోదీజీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారత రాజ్యాంగ గౌరవాన్ని చాటుతూ, రాజ్యాంగ పుస్తకాన్ని అంబారీ మీద ఉంచి ఊరేగింపుగా నిర్వహించారు. అయితే, నాటి ప్రధాని నెహ్రూ నుంచి మొదలు నేటి కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అవమానించింది. ఆర్టికల్ 370 విషయంలో, హిందూ కోడ్ బిల్లు విషయంలో విభేదించి, ఎస్సీ,ఎస్టీ,బీసీల రిజర్వేషన్ల విషయంలో నెహ్రూ విధానాలను వ్యతిరేకించి అంబేద్కర్ రాజీనామా చేశారు. అంబేద్కర్ ని పార్లమెంటుకు రాకుండా ఎన్నికల్లో ఓడించారు. రాజ్యాంగ చేతిలో పట్టుకున్న ఊరేగే రాహుల్ గాంధీ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతో సహా, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను, మండల్ కమిషన్ నివేదిక అమలును విభేదించింది..కులాల ఆధారంగా రిజర్వేషన్లు దేశంలో ప్రజలను రెండో శ్రేణి పౌరులుగా తయారవుతారని నెహ్రూ నాడు ప్రకటించారు.

## హామీలన్నీ నెరవేర్చి కాంగ్రెస్ మాట నిలబెట్టుకోవాలి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కాంగ్రెస్ పాలనలో ఏడాది గడిచినా హామీలు అమలుకా లేదు. ఇచ్చిన హామీలన్నీ నెర వేర్చి కాంగ్రెస్ మాట నిల బెట్టుకోవాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియో జకవర్గం పరిధిలోని కేటీ అన్నారం గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. సీఎం, మంత్రులు, అధికారుల్లో సమన్వయ లోపం కనబడు తుందన్నారు. కేసీఆర్ మాదిరిగానే పార్టీలకతీతంగా ప్రజలకు పథకాలు అందిం చాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రూ.12 వేలకు బదులు ఇచ్చిన హామీ ప్రకారం రూ.15 వేలు ఇవ్వాలన్నారు.మహిళలకు, యువతకు భరోసా, నిరుద్యోగ భృతి మరిచిపోయినట్లున్నారని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులను ఆదుకుని వారికీ అండగా నిలవాలని సూచించారు. వ్యవసాయానికి తప్పనిసరిగా 24 గంటల విద్యుత్ ఇవ్వాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం జలాలను వరుసగా 8 కార్లకు అందించినం. కాంగ్రెస్ రైతులకు నీళ్లందించడంలో విఫలమై పంటలు ఎండబెట్టే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపక్షాన కొట్లాడేందుకు బీర్ఎస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుదని స్పష్టం చేశారు. ప్రజల యోగక్షేమాలు చూడటంలో కేసీఆర్‌ను మించిన వాళ్లు లేరన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయజానాతపార్టీ రాష్ట్ర జిల్లా ఆదేశాల మేరకు రాజ్యాధికార దినోత్సవాన్ని ఆత్మకూరు బీజేపీ ఆఫీస్ లో ఘనంగా మైనారిటీ మోర్చా జాతీకార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా శభానా మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన డాక్టర్



బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప మేధావి అని ఈ రాజ్యాంగం ఉన్నందుకే దళితులు అణగారిన వర్గాలు సామాజికంగా రాజకీయంగా విద్యా ఉద్యోగాలు వచ్చా యని బీజేపీ గవర్నమెంట్ అంబేద్కర్ గొప్ప విలువ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అంబబెద్కరను అవమానిం చ్చిదని 1952పార్లమెంట్ ఎలక్షనలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని కమ్యూనిస్టపార్టీ అభ్యర్థులను పోటీ పెట్టి రెండు సార్లు ఓడించి అవమాన పరిచి భారతరత్న ఇవ్వకుండా అవమానించిందని శభానా మాట్లాడారు. కాంగ్రెస్ 356 అధూకరినను 356అధికారనను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను పాడగొట్టి రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసిందని 75సార్లు రాజ్యాంగ సవరణచేసి రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టించారాని కాంగ్రెస్ ను విమర్శించారు.



# జనహృదయనేత సాంబన్నకు జన్మదిన నీరాజనం

● కన్నుల పండుగగా జన్మదినోత్సవ వేడుక జ● అభిమాననేత ఏలూరికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు

● అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఏలూరి ప్రజాభిమానం ● వేడుకల్లో పాల్గొన్న మంత్రులు అనగాని గొట్టిపాటి డోలా, ఎంపీ మాగుంట ● కంటి వైద్య శిబిరానికి తరలివచ్చిన వృద్ధులు ● క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ హాజరైన మహిళలు

● 40మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్స్ ● 158మంది వృద్ధులకు వీల్ చైర్స్, చేతి కర్ర, వినికిడి యంత్రాలు, మెడ నడుము పట్టీలు పంపిణీ ● పలువురికి ఉచితంగా మందులు పంపిణీ

● జాతీయ, తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి

విజనరీ లీడర్ జనహృదయనేత పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలలో ప్రజలు నిరాజనం పలికారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాంబన్న జన్మదినోత్సవ వేడుకలు సంబరలా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో జన సంద్రాన్ని తలపించింది. అభిమాన నాయకుడికి ప్రజాసేవకుడికి శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలు బారులు తీరారు. పర్చూరు నియోజకవర్గ చరిత్రను మార్చిన ఓటమిరుగని నేతను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు గంటల తరబడి వేచి చూశారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలకు ఎమ్మెల్యే సాంబన్న తబ్బిబయ్యారు.ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా వినూత్న తరహాలో పుష్పగుచ్ఛాలు, బొకేలు, కేకులు శాలువాలు, పూలమాలను తిరస్కరించిన ఎమ్మెల్యే ఏలూరికి నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అభిమానులు పూల మొక్కలు పుస్తకాలు పెన్నులు అభిమాన నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటాలను అందజేశారు. తమ అభిమాన నేత ఎమ్మెల్యే ఏలూరి పిలుపుతో కేకులు శాలువాలు దండలకు స్వస్తి చెప్పి సరికొత్త నిర్ణయాన్ని శిరసా వహించారు. ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, మద్దులూరి మాలకొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ, అరిమిల్లి రాధాకృష్ణ, ముత్తములో అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు లు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ఇసుక దర్శి లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం క్యాంప్ కార్యాలయంలోనే గోమాతలకు పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడ నుంచి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రులు అనగాని, గొట్టిపాటి రవికుమార్ , డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ,పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**మంత్రుల ప్రశంసలు:** ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవ వేడుకలలో పలు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించడంతో ఎమ్మెల్యే ఏలూరికి మంత్రులు ప్రశంసలు జలు కురిపించారు. వినూత్న రీతిలో జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపకల్పన చేసి నూతన పందాలో సంబరం నిర్వహించడం పట్ల అభినందనలు వెల్లువెత్తాయి.

**ఉచిత వైద్య శిబిరం :** ఎమ్మెల్యే ఏలూరి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గుంటూరు అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరాలజీ , గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తో, యూరాలజీ, రేడియాలజీ, వైద్య పరీక్షలు నిర్వహించారు. వీటితోపాటు ఎకో ,స్కానింగ్ పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 953 మంది హాజరయ్యారు. ప్రతి ఒక్కరికి విద్య పరీక్షలు నిర్వహించారు. హెల్త్ కేర్ గ్లోబల్ (హెచ్ సి జి) విజయవాడ ఆస్పత్రి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పరీక్షలు చేసేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రిటెక్, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ క్యాంపులో 1148 మంది హాజరు కాగా వారిలో 216 మందికి శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేశారు.

**దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ :** ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 40 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిలను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ డోలా బాల వీరాంజనేయ చేతుల మీదుగా అందజేశారు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సైకిల్స్ అందించాలని చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఏలూరిని మంత్రులు అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 158 అర్హులకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ పట్టీలు, నడుము పట్టీలు, అందజేశారు. తెలుగు యువత ఏలూరి క్యాంపు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి 210 మంది రక్తదానం చేశారు

**ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ...**



పర్చూరు నియోజకవర్గ గ్రామీణ యువకులను శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని ప్రసాద్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి లు ప్రారంభించారు. అలాగే క్యాంప్ కార్యాలయంలో ఓపెన్ అవుట్డోర్ జిమ్ ను మంత్రులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 20వేల మందికి పసందైన వంటకాలతో భోజనాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. అభిమాన నాయకుడు జన్మదినోత్సవ వేడుకలను ఒక సంబరంలా నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్‌ను ఆవిష్కరించిన మంత్రి డోలా...**

నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నూతనంగా ఏర్పాటుచేసిన గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ను మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆవిష్కరించారు. ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఎలమంచిలి ఫౌండేషన్, రోటరీ క్లబ్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు సుమారు 25 కోట్ల రుణాలను మంత్రుల చేతుల మీదుగా అందజేశారు. పేద మహిళలకు సాంబన్న కుట్టు మిషన్ల ను అందజేశారు.



# తెలుగు రాష్ట్రాలలో విరబూసిన పద్మాలు



**గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలనుమ ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ఏడుగురిని పద్మ విభూషణ్, 19 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. వైద్య విభాగంలో దువ్వూరు నాగేశ్వర్రెడ్డి పద్మవిభూషణ్, ఏపీ నుంచి కళల విభాగంలో సినీనటుడు బాలకృష్ణ, పురస్కారాలు వరించాయి. వీరితో పాటు మరికొందరు పద్మ అవార్డులకు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసినందుకు గానూ నలుగుర్ని పద్మశ్రీ అవార్డులు వరించాయి. ఆ పద్మా కుసుమాల నేపథ్యమేంటి వారి విజయ ప్రస్థానాన్ని తెలుసుకుందాం..**

## పద్మ విభూషణ్

### దువ్వూరు నాగేశ్వర్రెడ్డి ( వైద్య విభాగం)

తెలుగు ప్రజల ఖ్యాతి, తెలుగు వైద్యుల గొప్పతనాన్ని మరోసారి డాక్టర్ నాగేశ్వర రెడ్డి దేశానికి తెలిసేలా చేశారు. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో జన్మించిన నాగేశ్వర్రెడ్డి కర్నూలు మెడికల్ కాలేజ్లో ఎంబీ బీఎస్, మద్రాస్ మెడికల్ కాలేజీలో ఎండీ, చంఢీగఢ్లో పిజి ఐఎం ఈఆర్ డీఎం పూర్తి చేశారు. నిమ్స్లో గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులుగా సేవలందించిన డాక్టర్ నాగేశ్వరరెడ్డి అంచెలంచెలుగా ఎదిగారు. అనంతరం హైదరాబాద్లో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రిని స్థాపించారు. ప్రస్తుతం 40 రకాల వైద్య ప్రత్యేకతలతో ఏఐజీ రోగులకు సేవలందిస్తోంది. 4 దశాబ్దాలకు పైగా వైద్య రంగంలో ఉంటున్న ఆయన, వైద్య ఆవిష్కరణలు, విద్య, పరిశోధన, రోగుల సేవలకు తన జీవితాన్ని అంకితం చేశారు. పెరోరల్ ఎండోస్కోపిక్ మయోటమీని పరిచయం చేసిన తొలి వైద్యుడు నాగేశ్వరరెడ్డినే. ఎండోస్కోపీ పిత్తవాహిక చికిత్స కోసం ఉపయోగించేందుకు నాగిస్టంట్ అభివృద్ధి చేశారు. ప్రపంచ ఎండో స్కోపీ ఆర్గనైజేషన్కు తొలి భారతీయ అధ్యక్షుడిగా పని చేశారు. గ్రామీణ ప్రాం తంలో ఆరోగ్య సేవలు అందించేందుకు ఏషియన్ హెల్త్కేర్ ఫౌండేషన్ను స్థాపించారు. ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ కాన్పూర్, ఐఐటీ హైదరాబాద్ ఇలా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో కలిసి పలు ప్రాజెక్టులపై పని చేశారు.

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు కొవిడ్ మహమ్మారితో వణికి పోతున్న దశలో డాక్టర్ నాగేశ్వర రెడ్డి, ఆయన బృందం వైరస్పై పోరాటంలో కీలకంగా వ్యవహరించింది. కొవిడ్-19 రోగుల్లో జీర్ణా శయాంతర సమస్యలపై చికిత్సలకు ప్రొటోకాల్ అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గైడెన్స్ బుక్ రిలీజ్ చేశారు. ఆ పుస్తకం దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రులు, వైద్యులకు కొవిడ్ చికిత్సల్లో మార్గదర్శిగా మారింది. పెద్దలకు ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్లు, చికిత్సలు అందించారు.

**అవార్డులు సొంతం :** ఆయన అనేక అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. 1995 లో బీసీరాయ్ అవార్డు, 2002లో పద్మశ్రీ, 2009లో మాస్టర్ ఎండోస్కోపిస్ట్ అవార్డు, 2013లో మాస్టర్ ఆఫ్ ది వరల్డ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆర్గనైజేషన్ అవార్డును నాగేశ్వరరెడ్డి అందుకున్నారు. 2016లో పద్మభూషణ్, 2021లో జీర్ణాశయాంతర ఎండోస్కోపీ రంగంలో అత్యున్నత గౌరవమైన రుడాల్ఫ్ వి.షిండ్లర్ అవార్డు నాగేశ్వర్రావును వరించింది. తాజాగా ఆ జాబితాలో పద్మవిభూషణ్ చేరింది.

## కేఎల్ కృష్ణ - విద్యా సాహిత్యం (ఏపీ) పద్మశ్రీ



ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ 90 ఏళ్ల వయసులో పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కృష్ణా జిల్లా ఉంగుటూరుకు చెందిన ఆయన దేశ, విదేశాల్లోని అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్, డైరెక్టర్, పరిశోధకులు, ఆర్థికరంగ నిపుణులుగా పలు హోదాల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రతిష్ఠాత్మక సంస్థలకు ఛైర్మన్, అధ్యక్ష హోదాల్లోనూ సేవలందించారు. ఇండస్ట్రియల్ ఎకనామిక్స్, ప్రాంతీయ, ఆర్థిక అసమానతలపై అనేక అధ్యయనాలు, పరిశోధనలు చేసి 30కిపైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. ఫుల్బ్రైట్ ట్రావెల్ గ్రాంట్, షికాగోకు చెందిన గోల్డెట్జ్ ఫౌండేషన్ ఫెలోషిప్తో పాటు ఫోర్డ్ ఫౌండేషన్ డాక్టోరల్ ఫెలోషిప్, బ్రూకింగ్స్ ఇన్స్టిట్యూషన్ డాక్టోరల్ ఫెలోషిప్ను కేఎల్ కృష్ణ అందుకున్నారు. ఆర్థిక రంగ మేధావిగా అధ్యయనాల్లో మేటిగా నిలిచిన ఆయనకు విద్యా సాహిత్య విభాగంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది.

## మంద కృష్ణ మాదిగ - ప్రజా వ్యవహారాలు (తెలంగాణ) పద్మశ్రీ



మంద కృష్ణ మాదిగ.. సామాజిక సమస్యలపై నిరంతర ఉద్యమాలకు పేరుపొందారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. దివ్యాంగులు, గుండెసంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల చికిత్సల కోసం ఆందోళనలు నిర్వహించారుప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య శ్రీ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాల వెనక స్ఫూర్తి కూడా మంద కృష్ణ మాదిగ అని చెప్పాలి.అప్పట్లో దివ్యాంగులు, గుండె సంబంధిత వ్యాధులతో పోరాడుతున్న చిన్నారుల వైద్య చికిత్స కోసం ఆందోళనలు నిర్వహించి ఈ పథకాలు ప్రభుత్వాలు అమలు చేసేలా చేయడంలో సఫలీకృతుడయ్యారు . వరంగల్ న్యూశాయంపేట (హంటర్రోడ్)లో కొమురయ్య, కొమురమ్మ దంపతులకు 1965 జులై 7న మంద కృష్ణ జన్మించారు. 1980వ దశకంలో విద్యార్థి దశలోనే కులవివక్షపై పోరాటం ప్రారంభించారు. కొంతకాలం అప్పటి పీపుల్స్వార్లో పనిచేశారు. ఆ తర్వాత అందులోంచి బయటికి వచ్చి దళిత ఉద్యమకారుడిగా మారారు. ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం కేటగిరీ రిజర్వేషన్లను విభజించాలని, దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలనే డిమాండ్తో 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారు. 1997లో నారావారిపల్లె నుంచి హైదరాబాద్ వరకు 50 రోజుల పాటు సుమారు 1,052 కిలోమీటర్లు మహాపాదయాత్ర చేశారు. 2007 మేలో నిరవధిక నిరాహార దీక్ష చేశారు. నిరుడు ఆగస్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

## పద్మ విభూషణ్

### సినీనటుడు బాలకృష్ణ ( కళల విభాగం))

టాలీవుడ్ కు చెందిన సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ పురస్కారం దక్కింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి పద్మ అవార్డులు ప్రకటించింది. కళల విభాగంలో భాగంగా బాలకృష్ణకు ఈ పురస్కారం దక్కింది. ఎన్టీఆర్ వారసుడిగా 'తాతమ్మకల' చిత్రంతో సినీ రంగప్రవేశం చేసిన బాలకృష్ణ, నటుడిగా ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్నారు. ఇప్పటివరకు కథానాయకుడిగా 109 చిత్రాల్లో నటించారు. సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రాత్మక ఇలా అన్ని రకాల చిత్రాలలో నటిస్తూ తనదైన ముద్ర వేశారు. ఇప్పటికే బాలకృష్ణ 109 సినిమాలను పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఆయన సంక్రాంతికి డాకుమహారాజ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని దక్కించుకున్నారు అయితే అటు కేంద్రం లో..ఇటు రాష్ట్రంలో బీజేపీ, తెలుగుదేశం పార్టీ లు కలిసి అధికారాన్ని పంచుకుంటున్న సమయంలో బాలకృష్ణ కు ఈ అవార్డు దక్కటం ప్రాధాన్యత సంతరించుకుంది అనే చెప్పాలి.

**సినీ ప్రయాణం :**తెలుగుసినిమా రంగంలో ఎన్నో ఏళ్ళుగా అగ్ర నటుడిగా వెలుగుతున్న నందమూరి బాలకృష్ణ 1974లో బాలనటుడిగా కెరీర్ ఆరంభం చేసారు. ఆయన 100కి పైగా చిత్రాలలో నటించి, సుప్రసిద్ధ నటుడిగా పేరుపొందారు. సమరసింహ రెడ్డి, మంగమ్మ గారి మనవడు, ముద్దుల మవయ్య, లెజెండ్, ఆఖండ వంటి చిత్రాలలో ఆయన నటన ప్రత్యేకంగా గుర్తింపబడింది.

**సామాజిక సేవ, రాజకీయాల్లో ప్రగతిశీల పాత్ర :** సినిమా రంగంలో తన సేవలతోపాటు బాలకృష్ణ సామాజిక సేవకు కూడా ఎంతో కృషి చేశారు. తన తల్లి పేరు మీద నిర్మించిన బసవతారకం ఇండో-అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ ద్వారా వేలకొద్దీ పేద ప్రజలకు ఉత్తమమైన కేన్సర్ చికిత్సను అందిస్తున్నారు. 2014 నుండి బాలకృష్ణ హిందూపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికవుతున్నారు. ప్రజల అభ్యున్నతి కోసం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారు.

**వారసత్వం :** పద్మభూషణ్ అవార్డు, భారతదేశంలోని అత్యున్నత సివిలియన్ అవార్డులలో మూడవ స్థాయిలో ఉన్నది. ఈ అవార్డు, భారతీయ సినిమాకు, ప్రజాసేవకు మరియు ప్రజల సంక్షేమానికి చేసిన అద్భుతమైన సేవలను గుర్తించి ఇవ్వబడింది. నందమూరి బాలకృష్ణ, కళా రంగంలో, సామాజిక సేవలో, రాజకీయాల్లో చేసిన ఘనతకు ఈ అవార్డు ఒక అద్భుతమైన గుర్తింపు. ఈ అవార్డు ఆయన ఆధ్యాత్మికమైన మరియు సామాజిక సేవా దృక్పథాన్ని కొనసాగిస్తూ మరింత అర్థవంతమైన, ప్రభావవంతమైన జీవితానికి మార్గం సుగమం చేస్తుంది.

## మాడుగుల నాగఫణిశర్మ

### కళా రంగం (ఏపీ) పద్మశ్రీ



కళారంగంలో పద్మశ్రీ పొందిన మరో తెలుగు వ్యక్తి మాడుగుల నాగఫణిశర్మ. అనంతపురం జిల్లా పుట్లూరు మండలం కడవకల్లుకు చెందిన నాగఫణిశర్మ 50 ఏళ్లుగా అవధానాలు చేస్తున్నారు. ఆయన 19 సంవత్సరాల వయసులోనే మొదటిసారి రాజమహేంద్రవరంలో శతావధానం చేసి అబ్బురపరిచారు. 2000లకు పైగా అవధానాలు, 27 శతావధానాలు, ఒక సహస్రావధానం, ఒక ద్విసహస్రావధానం చేశారు. తెలుగు, సంస్కృతం కలిపి సహస్రావధానం చేసిన ఏకైక కవిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, వాజ్పేయి సమక్షంలో అవధానాలు నిర్వహించి మన్ననలు పొందారు. అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని, శతావధాని సామ్రాట్ వంటి బిరుదులు పొందారు. అవధానంలో అపూర్వ విజయ శిఖరాలకు చేరిన నాగఫణిశర్మను కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది.

## మిరియాల అప్పారావు (మరణానంతరం)

### కళారంగం (ఏపీ) పద్మశ్రీ



కోనసీమ జిల్లా రావులపాలేనికి చెందిన బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావుకు అరుదైన గౌరవం దక్కింది. బుర్రకథను తెలుగునేలపై ఐదు దశాబ్దాలుగా ఆయన వెలిగించారు. గాత్రంతో ఆకట్టుకుంటూ మనదేశంలోనే కాకుండా సింగపూర్, కువైట్లలోనూ అప్పారావు ప్రదర్శనలు ఇచ్చారు. గానకోకిల, బుర్రకథ టైగర్, వైఎస్ఆర్ ఎచీవ్మెంట్ వంటి బిరుదులు, పురస్కారాలతోపాటు ఎన్నో సత్కారాలు అందుకున్నారు. అప్పారావు అస్వస్థతకు గురై ఈ నెల 15న కన్నుమూశారు. 5,000లకు పైగా ప్రదర్శనలిచ్చి తెలుగు జానపద కళకు ఊపిరులూదిన ఆయనకు కేంద్ర సర్కార్ పద్మశ్రీ ప్రకటించింది. పెద్దకార్యం రోజున శనివారమే పురస్కార ప్రకటన వెలువడం పట్ల కుటుంబసభ్యులు, ఆయన శిష్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## వి రాఘవేంద్రాచార్య పంచముఖి

### సాహిత్యం, విద్య (ఏపీ) పద్మశ్రీ



సాహిత్యం, విద్య విభాగాల్లో రాఘవేంద్రాచార్య పంచముఖి పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. కర్ణాటకలోని బాగల్కోటె వాసి వాదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి ప్రఖ్యాత పురావస్తు శాస్త్రవేత్త విద్యారత్న ఆర్ఎస్.పంచముఖి పెద్ద కుమారుడు. భారతీయ సామాజికశాస్త్ర పరిశోధన మండలి ఛైర్మన్గా, ఇండియన్ ఎకనామిక్ జర్నల్ మేనేజింగ్ ఎడిటర్గా రాఘవేంద్రాచార్య పనిచేశారు. ఐక్యరాజ్యసమితి, యూఎన్సీటీఏడీ, యూఎన్డీపీ, ఐఎల్ఓ కన్సల్టెంట్గా సేవలందించారు. రాఘవేంద్రాచార్య పంచముఖి భారతీయ పురాతత్వశాస్త్రం, ఆధునిక విభాగాల అనుసంధానంపై పలు రచనలు, కావ్యకుసుమాకర సంస్కృత కవితల సంకలనం చేశారు. తిరుపతిలో జాతీయ సంస్కృత విద్యాపీఠం ఛాన్సలర్గానూ పనిచేసిన ఆయన సంస్కృత, విజ్ఞాన ప్రదర్శనల ప్రతులకు డిజిటలైజేషన్లపై సేవలందించారు. ఆయన పదవీ కాలంలోనే ఈ విశ్వవిద్యాలయంలో ద్వైత వేదాంతమనే కొత్త విభాగాన్ని స్థాపించారు. అర్థశాస్త్రవేత్త సాహిత్యాభిలాష కలిగిన 85 ఏళ్ల రాఘవాచార్యను పద్మ శ్రీతో కేంద్రం సత్కరించింది.



## ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా మళ్లీ సిన్నరే

ఆస్ట్రేలియన్ ఓపెన్లో మెన్స్ సింగిల్స్ టైటిల్ను మరోసారి జెన్నిక్ సిన్నర్ కైవసం చేసుకున్నాడు. వరుసగా రెండోసారి చాంపియన్గా నిలిచాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో ఈ వరల్డ్ నం.1 ఆటగాడు 6-3, 7-6(7-4), 6-3 తేడాతో జర్మనీ ప్లేయర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ను చిత్తు చేశాడు.

2 గంటల 42 నిమిషాలపాటు టైటిల్ పోరు ఆసక్తికరంగా సాగింది. టోర్నీలో జైత్రయాత్ర కొనసాగించిన సిన్నర్ ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించాడు. రెండో సెట్లో మినహా అతనికి.. జ్వెరెవ్ నుంచి పెద్దగా పోటీ ఎదురుకాలేదు. మూడు సెట్లలోనే మ్యాచ్ను సొంతం చేసుకుని టైటిల్ ఎగరేసుకపోయాడు. సిన్నర్కు ఇది 3వ గ్రాండ్స్లామ్ టైటిల్. గతేడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, యూఎస్ ఓపెన్ విజేతగా నిలిచాడు.

మరోవైపు, తొలి గ్రాండ్స్లామ్ టైటిల్ కల జ్వెరెవ్కు మరోసారి అందని ద్రాక్షనే మిగిలింది. 2020లో యూఎస్ ఓపెన్లో, గతేడాది ఫ్రెంచ్ ఓపెన్లో కూడా ఫైనల్లో బోల్తా పడ్డాడు.

# టీ మిండియా వరుసగా మూడో విజయం

## అండర్ 19 మహిళల ప్రపంచ కప్ 2025 లో భారత్ దూకుడు



ఐసీసీ అండర్ 19 మహిళల ప్రపంచ కప్ 2025 టోర్నమెంటులో టీమిండియా దూసుకు వెళ్తోంది. ఇప్పటికే రెండు మ్యాచ్లు విజయం సాధించిన టీమిండియా%ా% ఇవాళ తన ఖాతాలో మరో విక్టరీని నమోదు చేసుకుంది. ఇవాళ ఈ టోర్నమెంట్ లో భాగంగా ఆరవ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో టీమిండియా మహిళల జట్టు, బంగ్లాదేశ్ మధ్య ఫైట్ జరిగింది.అయితే ఈ మ్యాచ్ లో టీమిండియా అండర్ 19 మహిళల జట్టు ఏకంగా 8 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. కేవలం రెండు వికెట్లు నష్టపోయి టీమిండియా విజయం సాధించింది. 65 పరుగుల లక్ష్యాన్ని 7.1 ఓవర్లలోనే చేదించింది టీమిండియా అండర్ 19 మహిళల జట్టు.

ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ మహిళల జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 64 పరుగులు చేసింది. టీమిండియా మహిళల బౌలర్లు%ా% అద్భుతమైన బంతులు సంధించడంతో%ా% అతి తక్కువ స్కోరు చేసింది బంగ్లాదేశ్ మహిళల జట్టు. ఈ తరుణంలోనే బంగ్లాదేశ్ మహిళల జట్టులో ఏ ఒక్క ప్లేయర్ కూడా డబుల్ డిజిట్ దాటలేకపోయారు.కేవలం ఇద్దరు ప్లేయర్లు మాత్రమే%ా% డబుల్ డిజిట్ చేయగలిగారు. కెప్టెన్ సుమయ అక్తర్ మాత్రమే 29 బంతుల్లో 21 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఆమెకు ఎవరు సపోర్ట్ గా నిలువ లేకపోవడంతో%ా% బంగ్లాదేశ్ 20 ఓవర్లలోనే 64 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ తరుణంలోనే%ా% టీమిండియా బౌలర్లలో వైష్ణవి శర్మ మరోసారి మెరిసింది. ఈ మ్యాచ్లో%ా% నాలుగు ఓవర్లు వేసిన టీమ్ ఇండియా బౌలర్ వైష్ణవి శర్మ 15 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసింది.

ఇటీవల జరిగిన మ్యాచ్ లో కూడా హైట్రిక్ తో పాటు ఐదు వికెట్ల రికార్డును కూడా ఆమె సొంతం చేసుకుంది. ఇక చిన్న లక్ష్యాన్ని టీమిండియా ప్లేయర్లు ఆచితూచి ఆడి సాధించారు. 7.1 ఓవర్లలోనే%ా% 65 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా ఛేదించింది టీమిండియా. ఇక టీమిండియా ఓపెనర్ గొంగడి త్రిష 31 బంతుల్లో 40 పరుగులు చేసి దుమ్ము లేపింది. ఇందులో ఎనిమిది ఫోర్లు కూడా ఉన్నాయి. అటు కమలిని%ా% మూడు పరుగులకే వెనుదిరిగింది.

అనంతరం బ్యాటింగ్కు దిగిన సైనిక అలాగే నికి ప్రసాద్%ా% టీమిండియా కు విజయాన్ని అందించారు. దీంతో ఈ టోర్నమెంట్ లో వరుసగా మూడు విజయాలను నమోదు చేసుకొని పాయింట్స్ టేబుల్ లో%ా% అగ్రస్థానానికి చేరుకుంది టీం ఇండియా. గ్రూప్ ఎ లో ఆస్ట్రేలియా జట్టును వెనక్కి నెట్టి మరి%ా% టాప్ లోకి వెళ్ళింది మహిళల టీమిండియా.ఇది ఇలా ఉండగా%ా% ఈ టోర్నమెంట్ లో టీమిండియా తదుపరి మ్యాచ్%ా% ఎల్లుండి జరగనుంది. అంటే ఈ నెల 28వ తేదీన అండర్ 19 స్కాట్లాండ్ మహిళల జట్టుతో%ా% గ్రూప్ లెవెల్ మ్యాచ్ ఆడబోతుంది టీమిండియా. ఈ మ్యాచ్ కూడా ఓవెల్ వేదికగా జరగనుంది.



# తి'లక్' వర్మ సరికొత్త చరిత్ర

### టీ20 క్రికెట్ లో తొలి ప్లేయర్ గా తెలుగబ్బాయి

### యువ లెఫ్టార్మ్ బ్యాట్స్ మెన్ తిలక్ వర్మ విజేత గా రికార్డు



టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా తిలక్ వర్మ రికార్డు సృష్టించాడు. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇంగ్లండ్తో జరుగుతున్న 2వ మ్యాచ్లో తిలక్ వర్మ 55 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో అజేయంగా 72 పరుగులు చేశాడు. ఈ 72 పరుగులతో టీ20 అంతర్జాతీయ క్రికెట్లో తొలి వికెట్ పడిన అనంతరం బరిలోకి దిగిన తర్వాత అజేయంగా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా తిలక్ వర్మ ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు. ఇంతకు ముందు, ఈ అరుదైన ప్రపంచ రికార్డు న్యూజిలాండ్కు చెందిన మార్క్ చాప్మన్ పేరిట ఉంది. 2023లో, మార్క్ చాప్మన్ 271 పరుగులు (65లి, 16లి, 71లి, 104లి, 15) చేశాడు. మరో మాటలో చెప్పాలంటే తొలి వికెట్ పడిన తర్వాత బరిలోకి దిగి టీ20 అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును మార్క్ చాప్మన్ లిఖించాడన్నమాట.

ఇప్పుడు ఈ అజేయ పరుగుల రికార్డును తిలక్ వర్మ తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్లో రెండు అజేయ సెంచరీలు (120లి, 107లి) సాధించిన తిలక్ వర్మ, ఇంగ్లండ్తో జరిగిన తొలి మ్యాచ్లో అజేయంగా 19లి పరుగులు, రెండో మ్యాచ్లో అజేయంగా 72లి పరుగులు చేశాడు. దీంతో టీ20 క్రికెట్లో తొలి వికెట్ పడిన తర్వాత బరిలోకి వచ్చిన తిలక్ వర్మ 318లి పరుగులు చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు. విశేషమేమిటంటే.. తిలక్ గత 4 ఇన్నింగ్స్లో ఔట్ కాకపోవడం. కాబట్టి, ఈ రికార్డు తదుపరి మ్యాచ్లోనూ కొనసాగుతుంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్లో తిలక్ వర్మ ఇలా ఎన్ని పరుగులు చేస్తాడో వేచి చూడాల్సిందే.

# నితీశ్ ఇంకా చిన్నపిల్లోడే..

### ఆకాశ్ చోప్రా ఇంట్రెస్టింగ్ కామెంట్స్





గత కొన్ని రోజులుగా విరామం లేకుండా క్రికెట్ ఆడుతున్న టీమిండియా యంగ్ బ్యాటర్ 21 ఏళ్ల నితీశ్ కుమార్ రెడ్డి.. ఇంగ్లాండ్తో టీ20 సిరీస్కు దూరమయ్యాడు. తొలి టీ20 మ్యాచ్లో ఆడిన ఈ ప్లేయర్.. రెండో మ్యాచ్ కోసం ప్రాక్టీస్ చేస్తూ గాయపడ్డాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతడు సిరీస్ మొత్తానికి దూరమైనట్లు బీసీసీఐ ప్రకటించింది. అతడి స్థానంలో శివమ్ దూబెను సెలక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. అయితే నితీశ్ కుమార్ రెడ్డి గాయంపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశాడు.

వాస్తవానికి నితీశ్ రెడ్డి.. ఫిట్గానే కనిపించాడు. అనూహ్యంగా ప్రాక్టీస్లో గాయపడ్డాడు. దీంతో అతడికి నిజంగానే గాయమైందా.. అని పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. దేశవాళీతో పోలిస్తే.. అంతర్జాతీయ క్రికెట్లో వర్క్ లోడ్ భిన్నంగా ఉంటుందని చెప్పుకొచ్చాడు.

"నితీశ్ కుమార్ రెడ్డి.. ఇంగ్లాండ్తో టీ20 సిరీస్కు దూరమయ్యాడు. అతడికి ఏమైందని.. చాలా మందికి అనుమానం వచ్చింది. అది సహజమే. కానీ అంతర్జాతీయ క్రికెట్లో వర్క్లోడ్ అనేది భిన్నంగా ఉంటుంది. దేశవాళీ క్రికెట్లా ఉండదు. వర్క్లోడ్తో పాటు.. ఒత్తిడిని కూడా అధిగమించాల్సి ఉంటుంది. నితీశ్ నాణ్యమైన క్రికెట్ ఆడాడు. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని రంగాల్లో సత్తాచాటాడు. అతడు అలసిపోయాడు. నిజానికి అతడింకా చిన్న పిల్లవాడే. సుదీర్ఘంగా క్రికెట్ ఆడేందుకు అతడి శరీరం ఇంకా సిద్ధంగా ఉండకపోవచ్చు. గాయం నుంచి కోలుకుని అతడు మళ్లీ వస్తాడు" అని ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.

ఇక నితీశ్ ప్లేసులో శివమ్ దూబెను జట్టులోకి తీసుకోవడం మంచి ఎంపిక అని ఆకాశ్ అన్నాడు. "రింకూ సింగ్ కూడా అందుబాటులో లేడు. అతడి ప్లేసులో రమణ్ దీప్ సింగ్కి అవకాశం ఇచ్చారు. దూబె తుది జట్టులోకి వస్తాడని అనుకుంటున్నా" అని చెప్పుకొచ్చాడు.

కాగా సైడ్ స్ట్రెయిన్ కారణంగా నితీశ్ ఈ సిరీస్కు దూరమయ్యాడు. అతడు బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లనున్నాడు. వెన్ను గాయం కారణంగా రింకూ సింగ్ 2, 3వ టీ20లకు దూరమయ్యాడు. నితీశ్ ప్లేసులో శివమ్ దూబె, రింకూ ప్లేసులో రమణ్దీప్ సింగ్ జట్టులోకి వచ్చారు. ఇప్పటికే ఆడిన 2 మ్యాచులోనూ గెలిచిన టీమిండియా 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మూడో మ్యాచ్.. ఈనెల 28న జరగనుంది.

# చరిత్ర సృష్టించిన పార్ల్ రాయల్స్



సౌతాఫ్రికా టీ20 లీగ్ ఫ్రాంచైజీ అయిన పార్ల్ రాయల్స్ చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్లో 20 ఓవర్లను స్పిన్నర్లతో వేయించిన తొలి జట్టుగా రికార్డు నెలకొల్పింది. శనివారం ప్రిటోరియా క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో రాయల్స్ ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్లో రాయల్స్ ఐదుగురు స్పిన్నర్లను ప్రయోగించింది. ఫోర్టుయిన్, వెల్లలగే, ముజీబ్,ఎన్ పీటర్, రూట్ తలో నాలుగు ఓవర్లు వేశారు. ఈ మ్యాచ్లో రాయల్స్ 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో రాయల్స్ ప్లే ఆఫ్స్కు అర్హత సాధించింది. ఈ సీజన్లో రాయల్స్ ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్లో 6 విజయాలు సాధించింది.

ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. ఓపెనర్ జో రూట్ అజేయ-ంమైన అర్ధ సెంచరీతో రాణించాడు. రూట్ 56 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 78 పరుగులు చేశాడు. ఆఖర్లో కెప్టెన్ డేవిడ్ మిల్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.

మిల్లర్ 18 బంతుల్లో బౌండరీ, 2 సిక్సర్ల సాయంతో 29 పరుగులు చేశాడు. రాయల్స్ ఆటగాళ్లలో ప్రిటోరియస్ (0), రూబిన్ హెర్మన్ (9), వాన్ బుర్రెన్ (5), దునిత్ వెల్లలగే (15) నిరాశపరిచారు. ప్రిటోరియా క్యాపిటల్స్ బౌలర్లలో విల్ జాక్స్, ఈథన్ బాష్, సెనూరన్ మ-ంత్తుస్వామి, కైల్ సైమండ్స్ తలో వికెట్ పడగొట్టారు.141 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన క్యాపిటల్స్ రాయల్స్ బౌలర్లు రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 129 పరుగులే చేయగలిగింది. ఓపెనర్ విల్ జాక్స్ అర్ధ సెంచరీతో రాణించాడు. 53 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 56 పరుగులు చేశాడు. కైల్ వెర్రిన్ (33 బంతుల్లో 30బీ 2 ఫోర్లు) పర్వాలేదనిపించాడు. క్యాపిటల్స్ ఇన్నింగ్స్లో జాక్స్, వెర్రిన్ మినహా ఎవ్వరూ రాణించలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ 6, మార్కస్ ఆకెర్మ్యాన్ 2, రిలీ రొసో 4, జేమ్స్ నీషమ్ 1, కీగన్ లయన్ 2 పరుగులు చేశారు. రాయల్స్ బౌలర్లలో ఫోర్టుయిన్, ముజీబ్ రెహ్మాన్, జో రూట్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. వెల్లలగే ఓ వికెట్ దక్కించుకున్నాడు. ఈ సీజన్లో భీకరఫామ్లో ఉన్న రూట్ బ్యాట్తో పాటు బంతితోనూ రాణించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.



## శ్రీలంక ప్లేయర్‌కు ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు

శ్రీలంక నయా బ్యాటింగ్ స్టార్ కమిందు మెండిస్ను ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు వరించింది. కమిందు 2024 సంవత్సరానికి గానూ ఐసీసీ ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు గెలుచుకున్నాడు. కమిందు గతేడాది ఫార్మాట్లకతీతంగా విశేషంగా రాణించాడు. కమిందు గతేడాది 50కి పైగా సగటుతో 1451 పరుగులు సాధించాడు.

నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ ఐసీసీ మెన్స్ అసోసియేట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ 2024గా ఎంపికయ్యాడు. ఎరాస్మస్ గతేడాది వన్డే, టీ20 ఫార్మాట్లలో అదరగొట్టాడు. అందుకు అతన్ని ఈ అవార్డు వరించింది. ఎరాస్మస్ బ్యాటింగ్తో పాటు బౌలింగ్లోనూ ఆకట్టుకున్నాడు. 2024 టీ20 వరల్డ్కప్లో ఎరాస్మస్ అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు. నేపాల్తో జరిగిన మ్యాచ్లో హాఫ్ సెంచరీ సహా ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు.

# టికెట్‌రేట్లు పెంచకుండా సాధ్యం కాదా?

**ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల వసూళ్లు వరదలా పారుతోన్న సంగతి తెలిసిందే. తొలి రోజే 100..150..200 కోట్లు అంటూ వసూళ్ల పోస్టర్లు సంచలనం సృష్టిస్తున్నాయి. వారం ముగిసే సరికి ఆ లెక్క 500 కోట్ల క్లబ్ లో కి చేరి పోతుంది. ఈ లెక్కలన్నీ నిర్మాతలు అధికారికంగా పోస్టర్లు వేసి మరీ చెబుతున్నారు. ఇది ఎలా సాధ్యమంటే? టికెట్ రేట్లు అధికంగా పెంచడంతోనే సాధ్యమన్నది అందరికీ తెలిసిన వాస్తవం. వారం పది రోజుల పాటు ప్రేక్షకుడిని నెత్తి మీద బాది వందల కోట్లు లాగుతున్నారన్నది పచ్చి వాస్తవం.**




సినిమా 500 కోట్లు పెట్టాం..600 కోట్లు పెట్టాం ఆ డబ్బు రికవరీ చేయాలంటే? ఇలా బాదడం తప్పని సరే అన్నది ఓపెన్ సీక్రెట్. ఇక్కడ తెలివిగా అభిమానాన్ని ఎన్ క్యాష్ చేసుకుంటున్నారు. అందుకే వందల కోట్లు వసూళ్లు సాధ్యమ వుతున్నాయి. ఇలా టికెట్ రేట్లు పెంచడం అన్నది సామాన్యుడికి భారమవుతుందని విశ్లేషణ తెరపైకి వస్తే ఓ నిర్మాత 1500 రూపయాలు ఆర్ట్రాల్ అన్నట్లు చెప్పారు . మరి టికెట్ రేట్లు పెంచకుండా 200..300..500 కోట్ల వసూళ్లు సాధ్యమవ్వవా? అంటే ఎందుకు సాధ్యం కాదన్నది సామాన్యుడి ప్రశ్న. ఈ ప్రశ్నని ట్రేడ్ వర్గం సైతం సమర్ధించింది. కంటెట్..కటౌట్ ఉన్నోడి సినిమాకి ఇలా టికెట్ రేట్లు పెంచాల్సిన పనిలేదని..ఒకవేళ పెంచినా ఆ ధర అన్నది సామాన్యప్రేక్షకుడికి సైతం అందుబాటులో ఉండాలనే వాదన తెరపైకి వస్తుంది. మలయాళ సినిమాలు తెలుగులో కూడా కోట్ల వసూళ్లను రాబడుతున్నాయి. 2018, మంజుమ్మల్ బోయ్స్, ప్రేమలు లాంటి సినిమాలు తెలుగులో మంచి ఫలితాలు సాధించాయి. ఆ సినిమాల్లో ఎక్కడా కటౌట్ లేదు. అందులో నటీనటులెవరూ తెలుగు ఆడియన్స్ కి తెలిసిన వారు కాదు. కేవలం కంటెంట్ తో మాత్రమే తెలుగు ప్రేక్షకులు మెచ్చిన చిత్రాలుగా నిలిచాయి. ఆ సినిమాలకు భారీ టికెట్ రేట్లు కూడా పెంచలేదు. సాధారణ ధరతోనే రిలీజ్ అయి మంచి వసూళ్లను రాబట్టాయి. వాస్తవానికి ఆ సినిమాలు తెలుగులో రిలీజ్ అయ్యే సమయానికి మాతృభాషలో రిలీజ్ అవుతాయి. పైరసీ కూడా అయిపోతుంది. ఇంటర్నెట్ లో హెచ్ డీ ప్రింట్ ఉంటుంది. కానీ తెలుగు ఆడియన్స్ మాత్రం మంచి టాక్ వచ్చిన చిత్రాలను థియేటర్లో చూడటానికే ఇష్టపడుతున్నారు? అనడానికి ఇవీ సజీవ సాక్షాలు కాదా? అలాంటి కంటెంట్ ఉన్న చిత్రాలు తెలుగు నుంచి రిలీజ్ అయితే వందల కోట్లు సాధ్యం కాదా? వారంలోనే టికెట్ ధరలు పెంచి ప్రేక్షకుడిని నడ్డి విరిచేయాలా? వందల కోట్లు ఖర్చు చేసామని ప్రేక్షకుడి ఆదాయాలతో సంబంధం లేకుం డా ఇష్టాను సారం టికెట్ ధరలను పెంచడం భావ్యమేనా? అని సోషల్ మీడియా వేదికగా నెటి జనులు మండి పడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు కూడా సరైన ఆలోచనతో పెంపు జీవోలు రిలీజ్ చేయాలని కోరుతున్నారు.



# రాజాసాబ్‌లో నిధి పాత్ర

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాను ఏప్రిల్‌లో విడుదల చేయాలని భావించినా షూటింగ్ ఆలస్యం అవుతున్న కారణంగా వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఇదే ఏడాది జూన్ లేదా జులై నెలలో సినిమాను విడుదల చేయాలని మారుతి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా సినిమాలోని ప్రభాస్ లుక్ విడుదలైన ప్రతిసారి అంచనాలు ఆకాశాన్ని తాకుతూనే ఉన్నాయి. మారుతి వంటి చిన్న దర్శకుడితో ప్రభాస్ సినిమా ఎలా ఒప్పుకున్నాడు అని విమర్శించిన వారే ఇప్పుడు సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న రాజాసాబ్ సినిమాలో ముగ్గురు ముద్దుగుమ్మలు హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది లు హీరోయిన్స్‌గా ప్రభాస్‌కి జోడీగా కనిపించబోతు న్నారు. అయితే ముగ్గురి పాత్రలు ఏంటీ, వారితో ప్రభాస్ సన్నివేశాలు ఎలా ఉంటాయి అంటూ అంత ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మాళవిక మోహనన్ పాత్ర గ్లామర్‌గా ఉంటుందని, సిని మాలో ఆమె లీడ్ రోల్‌లో కనిపిస్తుందనే వార్తలు వచ్చాయి. ఇక తాజాగా నిధి అగర్వాల్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించింది. తన పాత్ర గురించి సస్పెన్స్‌ను క్రియేట్ చేసింది. నిధి అగర్వాల్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు తాను చేసిన గ్లామర్ పాత్రలను ప్రేక్షకులు ఆధరించారు. తన నుంచి ప్రేక్షకులు ఎక్కువగా మళ్లీ మళ్లీ అలాంటి పాత్రలనే ఆశిస్తున్నారు. కానీ రాజాసాబ్‌లో మాత్రం అలాంటి పాత్ర చేయడం లేదు. పూర్తిగా విభిన్నంగా తాను కనిపించబోతున్నాను. ఇప్పటి వరకు గ్లామర్ రోల్స్‌లో కనిపించిన నిధి అగర్వాల్ ఈ సినిమాలో డీ గ్లామర్ రోల్‌లో కనిపించడంతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. సినిమాలోని తన పాత్రను చూసి ప్రతి ఒక్కరూ సర్‌ప్రైజ్ అవుతారని, ఈ సినిమా తర్వాత ప్రేక్షకులు తన మీద ఉన్న అభిప్రాయంను మార్చుకుంటారనే నమ్మకంను ఆమె వ్యక్తం చేసింది.

# అనుష్క గురించి మీనాక్షి

గత ఏడాది ఏకంగా ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. గత ఏడాదిలో దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'లక్కీ భాస్కర్' సినిమాతో మీనాక్షికి సూపర్ డూపర్ సక్సెస్ దక్కింది. ఇక ఈ కొత్త ఏడాది ఆరంభంలోనే వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్ దక్కింది. మీనాక్షి కెరీర్‌లోనే సంక్రాం తికి వస్తున్నాం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయంగా నిలిచింది. సినిమాలో మీనాక్షి పోలీస్ ఆఫీసర్‌గా ఆకట్టుకుంది. ఆ పాత్రకు తగ్గట్లుగా సీరియస్, కామెడీ ఇలా అన్ని యాంగిల్స్‌లోనూ నటనతో మెప్పించింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ కావడంతో మీనాక్షిచౌదరి టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టితో ఒక సినిమాను చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు యంగ్ స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించే అవకాశాలు ఉన్నాయి. మీనాక్షి చౌదరి మంచి ఫిజిక్, బ్యూటీతో పాటు నట నతో అలరిస్తూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అందుకే మీనాక్షి చౌదరి కచ్చితంగా టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ ఆర్టిస్టుగా ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయంటూ ఇం డస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మీనాక్షిచౌదరి ఒక ఇంట ర్వ్యూలో మాట్లాడుతూ హీరో యిన్ అనుష్కశెట్టి గురించి ఆస క్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంట ర్వ్యూ చేసిన యాంకర్ ఈ మధ్య కాలంలో మీకు బాగా నచ్చిన వ్యక్తి, మిమ్ములను ఎక్కువగా ప్రభావితం చేసే వారు ఎవరు అని ప్రశ్నించిన సమయంలో



మీనాక్షి చౌదరి ఏమాత్రం తడుముకోకుండా వెంటనే తనకు అనుష్క అంటే చాలా ఇష్టం అని, ఆమె ఎంతో పెద్ద స్టార్ అయినా చాలా సింపుల్‌గా ఉంటారు. తాను ఎప్పుడూ అనుష్క గారిని ఆదర్శంగా తీసుకుంటాను. ఒక వ్యక్తిగా ఆమెను తాను ఎంతగానో ఇష్టపడుతాను అంది. ఆమె ఒక అద్భుతమైన వ్యక్తి. ఆమె ప్రతి ఒక్కరిని ఎంతో గౌరవిస్తారు, ప్రతి ఒక్కరితోనూ మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు అందుకే ఆమె అంటే తనకు ఇష్టమని మీనాక్షి చెప్పుకొచ్చింది. మీనాక్షి చౌదరి తెలుగులో మాత్రమే కాకుండా ఇతర భాషల నుంచి ఆఫర్లు దక్కించుకుంటుంది.

# హీరోలంతా హీరోయిన్లు అయితే...?

సన్నివేశం డిమాండ్ చేసిందంటే? పాత్ర విషయంలో స్టార్ హీరోలు ఎక్కడా వెనక్కి తగ్గరు. హీరోలంతా దర్శకులు హీరోలే. లేడీ గెటప్ విషయంలో సైతం హీరోలెక్కడా ఆలోంచించరు. దర్శకుడు ఏ వేషం వెయ్యమంటే? ఆ వేషం వేసి ప్రేక్షుకులను మెప్పించడం అన్నది ఎప్పటి నుంచో ఉంది. సీనియర్ హీరోల నుంచి తర్వాత తరం హీరోల వరకూ అంతా ఎలాంటి పాత్రకైనా సిద్ధం అంటూ పనిచేస్తున్నారు. చిరంజీవి 'చంటబ్బాయ్' సినిమాలో ఓ పాటలో లేడీ గెటప్ వేసారు. ఆ తర్వాత 'పట్నం వచ్చిన పతివ్రతలు' చిత్రంలో చిరంజీవితో పాటుగా మోహన్ బాబు కూడా మహిళల మేకప్ లో అలరించారు. అలాగే నందమూరి బాలకృష్ణ 'పాండు రంగడు' చిత్రలో లేడీ గెటప్ వేసారు. 'టాప్ హీరో' చిత్రంలోనూ ఓ సీన్ కోసం చీర కడతారు. విక్టరీ వెంకటేష్ 'వాసు', 'బాడీగార్డ్' చిత్రాల్లో మీసాలు తీసేయకుండానే లేడీ గెటప్ తో అలరించారు.



'మేడమ్', 'వివాహ భోజనంబు', 'ఆల్ రౌండర్', 'చిత్రమ్ భళారే విచిత్రమ్', 'జంబలకడి పంబ' చిత్రాల్లో వీకే నరేష్ కూడా లేడీ గెటప్ లో మెప్పించారు. అల్లు అర్జున్ 'గంగోత్రి'లో లేడీ వేషం వేసాడు. అలాగే 'కితకితలు' లో అల్లరి నరేష్ కూడా లేడీ వేషం వేస్తాడు. 'పాండవులు పాండవులు తుమ్మెద' చిత్రంలో మంచు మనోజ్ మోహినిగా మెప్పిస్తాడు. విశ్వ నటుడు కమల్ హాసన్ సైతం ఎన్నో చిత్రాల్లో లేడీ గెటప్ వేసారు. అన్నింటికంటే 'భామనే సత్యభామనే' చిత్రంలో కమల్ లేడీ గెటప్ అప్పట్లో ఓ సంచలనం. 'మల్లన్న' చిత్రం కోసం విక్రమ్ కూడా అలాంటి గెటప్ లోనే మెప్పించారు. యంగ్ హీరో శ్రీవిష్ణు కూడా 'స్వాగ్' చిత్రంలో లేడీ గెటప్ లో అలరించాడు. తాజాగా యంగ్ హీరో విశ్వక్ సేన్ కూడా 'లైలా' కోసం లేడీగా మారిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. లేడీ గెటప్ లో అచ్చంగా అమ్మాయినే తలపిస్తున్నాడు. అలాగే అల్లు అర్జున్ కూడా ఇటీవల రిలీజ్ అయిన 'పుష్ప-2' లో 'జాతర' సాంగ్ లేడీ గెటప్ తో అలరించిన సంగతి తెలిసిందే. అచ్చంగా గంగమ్మ తల్లినే తలపించాడు. ఈ పాటకు జాతీయ అవార్డు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అంత గొప్పగా పాట సన్నివేశాల్లో పెర్ఫార్మెన్స్ చేసాడు.

# కలెక్షన్లు ఎక్కువ చూపించడం తప్పే

- మాదంతా క్లీన్? అకౌంట్?
- ఐటీ దాడుల్లో మా దగ్గర రూ. 20 లక్షలే దొరికాయి

**తెలుగు చిత్ర పరిశ్రమలో ఆన్‌లైన్ బుకింగ్, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ల విధానాలు కొనసాగుతున్నాయని, అయితే కలెక్షన్లను అధికంగా చూపించడం వంటి తీరు పరిశ్రమ మొత్తానికీ హానికరమని ప్రముఖ నిర్మాత, ఎఫ్?డీసీ చైర్మన్? దిల్? రాజు అన్నారు. కొంతమంది సినిమా కలెక్షన్లు ఎక్కువ చూపిస్తుండటంతో సమస్యలు వస్తున్నాయన్నారు. దీనిపై పరిశ్రమలోని పెద్దలు కలిసి చర్చించి మార్గదర్శకాలు నిర్ణయించుకోవా లన్నారు. ఫిబ్రవరి 3న తమ ముందు హాజరు కావాలని ఐటీ అధికారులు నోటీస్ జారీ చేసినట్లు దిల్ రాజు స్పష్టం చేశారు. నాలుగు రోజులపాటు తన ఇంట్లో జరిగిన ఐటి దాడుల గురించి మొదటిసారి దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసం తోపాటు శ్రీనగర్ కాలనీలోని ఆయన ఆఫీస్, మరి కొంతమంది నిర్మాణ సంస్థల కార్యాలయాలపై అధికారులు సోదాలు చేశారన్నారు. సోదాల తర్వాత ఐటీ అధికారులు ఏం చెప్పారో.. తనిఖీల పంచనామాలో ఏం తేల్చారో క్లారిటీ ఇచ్చారు. ఆ డబ్బునే తనిఖీల పంచనామాలో ఐటీ అధికారులు తేల్చినట్టు చెప్పారు.**

## సోదాలు సాధారణం

వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ సోదాలు చాలా సర్వసాధారణం అని సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. తమ లావాదేవీలన్నీ క్లీన్‌గా క్లియర్‌గా ఉన్నాయని, ప్రచారంలో ఉన్నట్లు ఏ కోట్ల రూపాయల నగదు తమ వద్ద లభించలేదని ఆయన స్పష్టం చేశారు. దాడుల సమయంలో దాదాపు రూ. 20 లక్షలలోపు మాత్రమే నగదు తమ వద్ద ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారని తెలిపారు. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం ద్వారా తమ కుటుంబం పేరు భంగం కలిగించకూడదని కోరారు. ఐటీ అధికారులు 24 క్రాఫ్ట్ ప్రొడక్షన్ హౌస్ నుంచి సంబంధించిన అన్ని లావాదేవీలను పరిశీలించారని, అన్నింటినీ రికార్డుల్లో ఉంచి చూశారని అన్నారు. ప్రొడక్షన్ సంస్థ నుండి లభ్యమైన డాక్యుమెంట్లు పరిశీలించిన తరువాత, అన్ని లావాదేవీలు పారదర్శకంగా ఉన్నాయని అధికారులు తమకు తెలిపారని దిల్ రాజు తెలిపారు. తాము గత అయిదేళ్లుగా ఎక్కడా పెద్దగా పెట్టుబడులు పెట్టలేదని, అన్ని లావాదేవీలు ఆన్‌లైన్ ద్వారా చేయబడుతున్నాయని దిల్ రాజు పేర్కొన్నారు. తన వ్యక్తిగత వ్యవహారాల్లో లేదా సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి అక్రమాలు లేవని, అధికారులు కూడా దీనిని ధృవీకరించారని చెప్పారు. ఐటీ దాడుల నేపథ్యంలో వచ్చిన ఆరోపణలు తప్పని తేల్చారు. అదేవిధంగా, తన తల్లి ఆరోగ్యం గురించి కూడా ప్రస్తావించారు. లంగ్ ఇన్ఫెక్షన్ కారణంగా చికిత్స పొందుతున్న తమ తల్లిపై తప్పుడు ప్రచారాలు చేయడం బాధాకరమని తెలిపారు.

## టార్గెట్? కాదు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్ర నిర్మాతగా ఉన్న తనను ప్రభుత్వం టార్గెట్? చేసిందనడం తప్పన్నారు. తాను ఏమీ టార్గెట్ కాలేదని ఆయన స్పష్టం చేశారు. ఐటీ రైడ్ సాధారణంగా జరిగే ప్రాసెస్ అని, తమ ఆఫీసుల్లో ఈ విధమైన సెర్చ్ జరిగి 18 ఏళు అయ్యిందని, అందువల్ల రైడ్ చేశారని వివరించారు. మా దగ్గర భారీ ఎత్తున డబ్బు ఎవరి డాక్యుమెంట్స్ దొరికాయని కొంతమంది వార్తలు వేశారని, అదంతా అవాస్తవం అని కొట్టిపారేశారు. అగ్ర హీరోలకు చెందిన సినిమాలు విడుదలైన సమయంలో కలెక్షన్లు ఎక్కువ చేసి చూపించడం ఇండస్ట్రీలో సహజంగా జరిగేదన్నారు. అది తప్పు అని, ఆ తీరును మార్చుకోవాలని, ఇండస్ట్రీ అంతా కూర్చుని ఆ అంశం మీద మాట్లాడతామన్నారు. మొదటి మూడు



రోజులు వ్యక్తిగతంగా తనిఖీలు చేసి స్టేట్‌మెంట్స్ తీసుకున్నారన్నారని, తనిఖీలకు సంబంధించి శుక్రవారం తమ కార్యాలయంలో ముగించారని ఆయన పేర్కొన్నారు. తన దగ్గర రూ.5 లక్షలు, శిరీశ్ దగ్గర రూ.4.5 లక్షలు, తన కుమార్తె ఇంట్లో రూ.6 లక్షలు, ఆఫీసులో రూ.2.5 లక్షలు ఇలా అందరి దగ్గర కలిపి రూ.20 లక్షలు మాత్రమే ఉన్నాయని, తమ దగ్గర ఏం తనిఖీ చేశారనేది ఐటీ అధికారులు పంచనామా చేసి లెటర్ ఇచ్చారన్నారు.

## ఐటీ శాఖ ఆశ్చర్యపోయింది

ఒక్కో సినిమాకు సంబంధించి 24 క్రాఫ్ట్స్ లావాదేవీలకు సంబంధించిన వివరాలు తీసుకున్నారని దిల్ రాజు పేర్కొన్నారు. తమ సంస్థలో తనిఖీలపై ఐటీ శాఖ ఆశ్చర్యపోయిందన్నారు. తనిఖీల్లో దిల్ రాజు నుంచి ఏమేమో ఊహించుకున్నామని ఐటీ అధికారులే అన్నారన్నారు. తమ సంస్థలో తనిఖీలపై ఐటీ అధికారులు సంతృప్తి చెందారని వివరించారు. గడిచిన ఐదేళ్లలో లావాదేవీలపై తమ ఆడిటర్స్, ఐటీ శాఖ చూసుకుంటారని తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.